


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 169, పేజీలు - 08

శనివారం, నవంబర్ 29, 2025 వెల: 5 రూ/.






## సొంత ఫోన్లతో ట్రాఫిక్ పోలీసుల చలాన్లు

**- హోంశాఖకు హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చలాన్లు విధించే విధానంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. చలాన్ల అమలులో పారదర్శకత లేదంటూ వి. రాఘవేంద్ర చారి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన



2లో..

## కేసీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్నారు

**- ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని విమర్శ**

**- విద్యార్థుల త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందన్న మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు దీక్షా దీవస్ పేరుతో మరోసారి సెంటిమెంట్



2లో..

## పేద కక్షిదారులకు న్యాయం నా తొలి ప్రాధాన్యత

**- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పేద కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడటం తన తొలి ప్రాధాన్యత అని, అవసరమైతే వారి కోసం అర్ధరాత్రి వరకు న్యాయస్థానంలో కూర్చుంటానని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. తిలక్ సింగ్ డాంగీ అనే వ్యక్తి కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతరులపై దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చిన సందర్భంగా సీజేఐ ఈ విధంగా స్పందించారు. తన కోర్టులో లగ్జరీ



2లో..


## జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం..

# లభమా..? నష్టమా..?

**- ఆస్తి పన్ను పెరుగుదల, నిధి ఉపయోగంపై ఆందోళనలు**

**తెలంగాణ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు/కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ పరిధి సుమారు మూడింతలు పెరిగి 2,000 చదరపు కిలోమీటర్లకు చేరుతుంది. విలీనం వల్ల శివారు ప్రాంతాలకు మెరుగైన మౌలిక వసతులు, అభివృద్ధి లభిస్తుంది. అయితే, ప్రజలపై ఆస్తి పన్ను భారం పెరుగుతుందనే ఆందోళన ఉంది. వీటితో పాటు విలీన ప్రాంతాల్లో భూముల రేట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ నిర్ణయం ద్వారా జీహెచ్ఎంసీ మెగా సిటీగా మారనుంది.**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధి విస్తరణ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడంతో హైదరాబాద్ పరిపాలనా స్వరూపంలో పెను మార్పులు రానున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ ఇప్పుడు మెగా సిటీగా అవతరించనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి 650 చదరపు కిలోమీటర్లు ఉండగా విలీనం తర్వాత ఇది దాదాపు మూడింతలు పెరిగి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు చేరనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం జీహెచ్ఎంసీ జనాభా




67.31 లక్షలు కాగా ప్రస్తుతం కోటి 40 లక్షలకు చేరినట్టు అంచనా. ఈ 27 స్థానిక

2లో..

## ప్రపంచంలోనే ఎత్తైన శ్రీరాముడి విగ్రహం

**- ఆవిష్కరించిన ప్రధాని మోదీ**

పనాజీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం దక్షిణ గోవాలో పర్యటించి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పార్తగాలిలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఈ భారీ కంచు విగ్రహాన్ని ఆయన జాతికి అంకితం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రధాని మఠంలోని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగింది. గుజరాత్‌లోని 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' (ఐక్యతా విగ్రహం) రూపశిల్పి రామ్ సుతార్ ఈ శ్రీరాముడి విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన గోకర్ణ జీవోత్తమ్ మఠం భారతదేశంలోని పురాతన మఠాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక సేవలో ఈ మఠం పాత్ర ఎనలేనిది. ముఖ్యంగా సారస్వత బ్రాహ్మణ సమాజంలో



2లో..

## థాయ్‌లాండ్‌లో వరద విలయం

**- 145 మంది మృతి**



బ్యాంకాక్ (ప్రశ్న న్యూస్) దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న

2లో..

## ఇక సర్పంచ్ ఎన్నికలను ఎవ్వరూ ఆపలేరు

**- హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో ఓటర్లను




ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యంత వెనుకబడిన కుల సంఘాల ప్రతినిధులు జీవో 46పై స్టే ఇవ్వాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత

2లో..

## అమరావతి రెండో దశకు శ్రీకారం

**- కేబినెట్ కీలక నిర్ణయాలు**

- ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం
- ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం
- అభివృద్ధికి సహకరించాలని, ఐక్యంగా ఉండాలని రైతులకు సీఎం చంద్రబాబు సూచన
- ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే భూ సమీకరణ అని ప్రభుత్వం వెల్లడి



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ భూ సమీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించాలన్నా,

2లో..

## కాళేశ్వరం నుంచి కామారెడ్డికి ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేదు

**- కవిత సంచలన వ్యాఖ్యలు**



కామారెడ్డి (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ద్వారా కామారెడ్డికి ఒక్క ఎకారానికి కూడా నీళ్లు రాలేదని, ఈ విషయం చెబితే బీఆర్ఎస్ వాళ్లు నా మీద నోరు వేసుకొని పడిపోతారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కామారెడ్డిలో జాగృతి జనం బాటలో భాగంగా కవిత మాట్లాడుతూ మా కుటుంబం ఉద్యమం, రాజకీయం అనే కమిట్ మెంట్ ఉన్న కుటుంబం అని అన్నారు. ప్రజలను, కుటుంబాన్ని వేర్వేరుగా చూసే పరిస్థితి లేదని, అయితే నన్ను కుటుంబం నుంచి దూరం చేసే కుట్రలో సస్పెండ్ చేయించారని ఆమె బాధ వ్యక్తం చేశారు. సస్పెండ్ చేయించిన వారు శునకానందం పొందవచ్చని, కానీ తాను మరో కుటుంబం అనుకునే తెలంగాణ కోసం పనిచేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. తాను జైల్లో ఉన్నప్పుడు తన పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ

3లో..

## 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు

**- 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములు ఇచ్చారని , ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం శంకుస్థాపన




2లో..

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు 91 లక్షల జరిమానా విధించిన ఆర్బీఐ

**- నిబంధనలు పాటించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడి**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) భారీ జరిమానా వడ్డించింది. పలు నిబంధనలను ఉల్లంఘించినందుకు బ్యాంకుపై రూ.91 లక్షల జరిమానా విధించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు మన్నకృష్ణ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు కూడా రూ.3.10 లక్షల ఫైన్ విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్‌లోని పలు సెక్షన్లను

2లో..

## 150 కోట్లు దాటిన కోకాపేటలో ఎకరం భూమి

**- తాజా వేలంలో కొత్త రికార్డులు**

2లో..




## మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

**- జనవరి 1న ఆయుధాలు వదిలేస్తామన్న ఎంఎంసీ జోన్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మావోయిస్టు ఉద్యమం పతనానికి అద్దం పట్టేలా సంచలన పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్



2లో..

## సొంత ఫోన్లతో ట్రాఫిక్ పోలీసుల చలాన్లు

న్యాయస్థానం ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ రాఘవేంద్ర చారి, ట్రాఫిక్ పోలీసుల అమలు పద్ధతుల చట్టబద్ధతను ప్రశ్నించారు. ఈ పిటిషన్‌లో ఆయన ప్రధానంగా లేవనెత్తిన అంశాలు ఇలా ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసులు తమకు కేటాయించిన అధికారిక పరికరాలకు బదులుగా సొంత మొబైల్ ఫోన్లతో వాహనాల ఫోటోలు తీసి చలాన్లు జారీ చేస్తున్నారు. తనపై కూడా ఇలాగే మూడు చలాన్లు విధించారని పిటిషనర్ కోర్టుకు తెలియజేశారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్లు లేదా ధృవీకరించబడని పరికరాల ద్వారా తీసిన ఫోటోలు చట్టపరమైన సాక్ష్యంగా చెల్లవని, ప్రభుత్వం ఆమోదించిన నిఘా కెమెరాల ద్వారా మాత్రమే ట్రాఫిక్ ఉల్లంఘనలను రికార్డు చేయాలని పిటిషనర్ వాదించారు. చట్టబద్ధత లేని పద్ధతిలో చలాన్లు వేయడం వల్ల వాహనదారుల హక్కులు దెబ్బతింటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది చట్టవిరుద్ధంగా జరిమానా మొత్తాలను నిర్ణయించడం న్యాయ పర్యవేక్షణ లేకుండా డబ్బు వసూలు చేయడంపై కూడా పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. శిక్షను నిర్ణయించే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు మాత్రమే ఉంటుందని క్షేత్రస్థాయిలోని కానిస్టేబుళ్లు లేదా ఇన్‌స్పెక్టర్లకు ఉండదని పిటిషనర్ స్పష్టం చేశారు. ఈ రిట్ పిటిషన్ 2011 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) నెం. 108ని కూడా సవాలు చేసింది. ఈ జీవో పోలీసులకు వాహనాలను ఆపి, కాంపౌండ్ జరిమానాలు అక్కడికక్కడే వసూలు చేయడానికి అధికారం ఇస్తుంది. అయితే ఈ జీవో 108 చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేది అని పిటిషనర్ ఆరోపించారు. ఇది న్యాయవ్యవస్థకు ఉన్న అధికారాలను పోలీసులు వినియోగించుకోవడానికి అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్, పోలీసులు దశాబ్దాలుగా చట్టాలను ఉల్లంఘిస్తూ డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హోం శాఖ తరఫున ఏజీపీ లక్ష్మీకాంత్ హాజరు కాగా జస్టిస్ మాధవి దేవి ప్రాథమిక వాదనలు విన్న తర్వాత చలాన్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదిక దాఖలు చేయడానికి రాష్ట్ర హోం శాఖకు నాలుగు వారాల సమయం ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం జరిగిన విచారణలోనూ హైకోర్టు ట్రాఫిక్ అమలు తీరుపై కీలక వ్యాఖ్యలు చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘనలకు చలాన్లు విధించిన తర్వాత వాటిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు రాయితీలు ప్రకటించడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాయితీలు ఇవ్వడం వలన చట్టపరమైన పరిణామాలపై ప్రజల్లోని భయం బలహీనపడి, మరింత ట్రాఫిక్ క్రమశిక్షణ రాహిత్యాన్ని పెంచుతుందని హైకోర్టు పేర్కొంది.

## కేసీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్నారు

రాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని ఆయన విమర్శించారు. మూడు రోజులకే దీక్షను ముగించి కేసీఆర్ పలాయనం చిత్తగించారని, దీంతో విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల నిరసనల కారణంగానే కేసీఆర్ తన దీక్షను కొనసాగించారని ఆయన వివరించారు. కేవలం కేసీఆర్ వల్లే తెలంగాణ రాలేదని, విద్యార్థుల ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీలు ఎంతోమంది ఆత్మార్పణం చేసుకున్నారని ఆయన అన్నారు. వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వస్తే, కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## పేద కక్షిదారులకు న్యాయం నా తొలి ప్రాధాన్యత

వ్యాజ్యాలు ఉండవని, ఇటువంటి కేసులను సంపన్నులు వేస్తారని సీజేఐ అన్నారు. "నేను మీకు ఒక విషయం చెప్పదలుచుకున్నాను. చివరి వరుసలో ఉండే పేదవారి కోసం నేను ఇక్కడ ఉన్నాను. అవసరమైతే వారి కోసం అర్ధరాత్రి వరకు ఇక్కడే కూర్చుంటాను" అని ఆయన వ్యాఖ్యానించారు. జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించారు. దాదాపు 15 నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. 2027 ఫిబ్రవరి 9న సీజేఐగా పదవీ విరమణ చేయనున్నారు.

## ప్రపంచంలోనే ఎత్తైన శ్రీరాముడి విగ్రహం

ఈ మఠానికి విశిష్ట స్థానం ఉంది. మఠం స్థాపించి 550 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 27 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 370 ఏళ్ల క్రితం గోవాలోని కనకోనా ప్రాంతంలోని పార్తగాలి గ్రామంలో ఈ మఠ ప్రాంగణాన్ని నిర్మించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ 7,000 నుంచి 10,000 మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. గోవా పర్యటనకు ముందు, ప్రధాని మోదీ కర్ణాటకలోని ఉడిపిలో పర్యటించారు. ఉడిపి శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన 'లక్ష కంఠ గీతా పారాయణం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లక్ష మంది విద్యార్థులు, పండితులు, సన్యాసులు, సాధారణ పౌరులతో కలిసి భగవద్గీత శ్లోకాలను పఠించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గర్భగుడి ఎదుట నిర్మించిన సువర్ణ తీర్థ మంటపాన్ని ప్రారంభించారు. అలాగే, కనకదాసు శ్రీకృష్ణుడిని దర్శించుకున్న పవిత్ర కిటికీ 'కనకన కిండి'కి బంగారు కవచాన్ని (కనక కవచం) సమర్పించారు.

## జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనం.. లభమా.? నష్టమా.?

సంస్థల విలీనంతో జీహెచ్‌ఎంసీ జనాభా కోటి 70 లక్షలకు చేరుతుందని మున్సిపల్ అధికారులు అంచనా వేశారు. కొత్తగా ఇబ్రహీంపట్నం, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలు జత కలవనున్నాయి. అలాగే లోక్‌సభ స్థానాల జాబితాలో భువనగిరి కూడా చేరే అవకాశం ఉంది. ప్రస్తుతమున్న 150 డివిజన్ల సంఖ్య విలీనం తర్వాత 250-300కు పెరిగే అవకాశం ఉంది.

### ఆదాయ వ్యత్యాసాలు..

మణికొండ, నార్సింగి వంటి ప్రాంతాలు ఆస్తి పన్నుల ద్వారా బలమైన ఆదాయం సంపాదిస్తున్నాయి, అయితే జవహర్‌నగర్, జల్పల్లి, తుక్కుగూడలో ఆర్థిక సమస్యలు ఉన్నాయి. విలీనం తర్వాత మొత్తం నిధులను ఎలా పంపిణీ చేస్తారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్థానిక అవసరాలకు ముందుతీసుకునేలా హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు.

### గ్రామీణ-పట్టణ సమతుల్యత సవాలే..

నగరానికి సమీపంలో ఉన్న వందల గ్రామాలను చేర్చినా, వాటి గ్రామీణ లక్షణాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ప్రాంతాలవారీగా జనసాంద్రత భిన్నంగా ఉండడంతో మణికొండ, నార్సింగి వంటి దట్ట ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్దఅంబర్‌పేట్, ఘట్కేసర్ ప్రాంతాల్లో తక్కువ జనాభాకు సరిపడా వనరులు కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

### డివిజన్ల పునర్వ్యవస్థీకరణ..

ఇక జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన రాజకీయ, సామాజిక ఘర్షణలకు దారితీయవచ్చు. ఇవి సమర్థవంతంగా పరిష్కరించకపోతే విలీన ప్రక్రియ సమస్యలకు దారితీస్తుంది. సమతుల్య పరిపాలన కోసం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

### ఎవరికి లాభం, ఎవరికి నష్టం.?

మున్సిపాలిటీల విలీనంపై ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. శివారు ప్రాంతాలకు జీహెచ్‌ఎంసీ తరహాలో మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, నీటి సరఫరా వంటి మౌలిక వసతులు అందుతాయి. చిన్న మున్సిపాలిటీలు సొంతంగా భరించలేని భారీ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయి. అభివృద్ధిలో వెనుకబడిన జవహర్‌నగర్, జల్‌పల్లి, తుక్కుగూడ వంటి మున్సిపాలిటీలకు జీహెచ్‌ఎంసీ నిధులు లభించి త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉంది. పాలనా సౌలభ్యం కోసం మొత్తం ప్రాంతాన్ని ఆరు జోన్లుగా విభజించి ఎక్కడికక్కడ కమిషనర్లు, కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలనే నిపుణుల సూచనలు అమలైతే పాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. విలీనం కారణంగా మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలపై ఆస్తి పన్ను శ్లాబులు పెరిగే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం పన్ను శ్లాబులు పెంచే ఆలోచన లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మణికొండ, నార్సింగి వంటి ఆదాయ వనరులు అధికంగా ఉన్న మున్సిపాలిటీల ప్రజలు తమ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయాన్ని వేరే అభివృద్ధి చెందని ప్రాంతాల్లో ఖర్చు చేస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. విలీన ప్రాంతాల్లోని వందలాది గ్రామాలను నగర అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే క్రమంలో ఆ గ్రామీణ వాతావరణం, సంస్కృతి దెబ్బతినే ప్రమాదం ఉంది. జీహెచ్‌ఎంసీ పరిధి విస్తరణ కారణంగా భూముల రేట్లు పెరిగే అవకాశం కచ్చితంగా ఉంది. దీనికి ప్రధాన కారణాలు ఏంటంటే జీహెచ్‌ఎంసీలో విలీనం కావడం వల్ల ఆ ప్రాంతాలకు నగరపాలక సంస్థ హోదా లభిస్తుంది ఇది స్థిరాస్తి విలువను పెంచుతుంది. జీహెచ్‌ఎంసీ నిధులు, అభివృద్ధి ప్రణాళికలు అమలులోకి రావడం వల్ల మౌలిక వసతులు మెరుగుపడి, నివాసయోగ్యత పెరుగుతుంది. మెరుగైన మౌలిక వసతులు, పాలనా వ్యవస్థ కారణంగా ప్రజలు ఆ ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి ఆసక్తి చూపుతారు తద్వారా స్థానిక భూముల డిమాండ్ పెరిగి రేట్లు పెరుగుతాయి. విలీనం తర్వాత డివిజన్ల పునర్విభజన, పాలనా సౌలభ్యం కోసం ఆరు జోన్ల ఏర్పాటు వంటి సవాళ్లను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించినప్పుడే ఈ బృహత్‌నగరం పాలనా గాడిలో పడి, స్థిరమైన అభివృద్ధిని సాధించగలదు.

## థాయ్‌లాండ్‌లో వరద విలయం

కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపొంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు.

గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

## ఇక సర్పంచ్ ఎన్నికలను ఎవ్వరూ ఆపలేరు

వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్ల తరఫున న్యాయవాది గురువారం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది.

### ఈ దశలో స్టే ఇవ్వలేం..

శుక్రవారం (నవంబర్ 28) తెలంగాణ హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైందని తెలిపింది. ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని పిటిషనర్లను ప్రశ్నించింది హైకోర్టు. ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు స్టే నిరాకరించడంతో ఎన్నికల ప్రక్రియకు సజావుగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్14 రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనుంది.

### ఎన్నికలు సజావుగా సాగేలా లీగల్ సెల్..

కాగా, గ్రామ పంచాయతీ ఎన్నికలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్?లో ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ లీగల్ సెల్‌లో సూపరింటెండెంట్ స్థాయి అధికారులను నియమించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గురువారం (నవంబర్ 27) ఉత్తర్వులు ఇచ్చారు. అనుకున్న సమయంలోపు ఎన్నికలు సజావుగా పూర్తిచేసే విధంగా ఈ లీగల్ సెల్ పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకోసం లీగల్ సెల్ జిల్లాలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది.

### ఆ గ్రామంలో ఎన్నికలపై హైకోర్టు స్టే..

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మహబూబ్‌పట్నం సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కాగా, ఈ రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన యాకూబ్, శ్రీకాంతాచారి, లింగయ్య, విజయ్, వెంకటమల్లు, పోలు నాగయ్య అనే వ్యక్తులు బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన కోర్టు.. స్టే విధించింది.

## మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ 2026 జనవరి 1న మూకుమ్మడిగా ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలుస్తామని అధికారికంగా ప్రకటించింది. ఇది త్రిరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం దాదాపుగా కుప్పకూలిపోయిందనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది. ఈ మేరకు ఎంఎంసీ జోన్ అధికార ప్రతినిధి 'అనంత్' పేరుతో ఒక పత్రికా ప్రకటనతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులకు వేర్వేరుగా లేఖలు విడుదలయ్యాయి. తాము లొంగిపోవడం లేదని, "పునరావాస మార్గాన్ని" ఎంచుకుంటున్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు. తమపై యాంటీ-నక్సల్ ఆపరేషన్లను తక్షణమే నిలిపివేయాలని, సాధ్యమైనంత ఉత్తమ పునరావాస ప్యాకేజీని ప్రకటించి, తమకు సురక్షిత మార్గాన్ని కల్పించాలని మూడు రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఏ ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీ, గౌరవం ఇస్తుందో ఆ ప్రభుత్వంతోనే కలిసి నడుస్తామని అనంత్ తేల్చిచెప్పారు. ఈ ఏడాది జరగాల్సిన వార్షిక పీఎల్‌జీఏ వారోత్సవాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. కేడర్ ఎవరూ వ్యక్తిగతంగా లొంగిపోవద్దని, అందరూ సామూహికంగా జనవరి 1 వరకు ఆగాలని విజ్ఞప్తి చేశారు. సాయుధ పోరాటానికి ఇది సరైన సమయం కానందుకే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంటున్నామని, ఇది సిద్ధాంతాన్ని మోసం చేయడం కాదని అనంత్ వివరించారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న కేడర్‌తో సమన్వయం కోసం ఒక ఓపెన్ బాఫెంగ్ రేడియో ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేశారు. డిసెంబర్ 2025 నెల మొత్తం, జనవరి 1న ఉదయం 11 గంటల నుంచి 11.15 గంటల మధ్య ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీక్వెన్సీ ద్వారా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. "మనం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. కామ్రేడ్స్ అందరూ ధైర్యం కోల్పోవద్దు. మనం అందరం కలిసి జనవరి 1న పునరావాస మార్గంలో నడుద్దాం" అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లేఖలు అందిన విషయాన్ని మూడు రాష్ట్రాల ఉన్నత భద్రతాధికారులు ధృవీకరించారు. భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్లు, 2025లో పెద్ద ఎత్తున లొంగుబాట్లతో మావోయిస్టుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదనడానికి ఈ ప్రకటన బలమైన నిదర్శనమని అధికారులు తెలిపారు. ఈ లేఖపై ప్రభుత్వాలు అధ్యయనం చేస్తున్నాయని, త్వరలోనే సమన్వయంతో కూడిన స్పందన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల పలువురు సీనియర్ నేతలు లొంగిపోవడం లేదా ఎన్‌కౌంటర్లలో మరణించడంతో ఎంఎంసీ జోన్ తీవ్రంగా బలహీనపడిన విషయం తెలిసిందే.

## నేటి నుంచి వ్యాసెక్టమీ క్యాంపులు

హుజూరాబాద్, : కరీంనగర్ జిల్లాలో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు వ్యాసెక్టమీ ఆపరేషన్ల క్యాంపు నిర్వహించబడుతుందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో పురుషులకు కోత కుట్టులేని వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ చేయబడును. అర్హులైన దంపతుల నుంచి పురుషులందరూ ముందుకు వచ్చి కుటుంబ నియంత్రణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: ఎస్పి

చొప్పదండి, : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల, నుకలమర్రి గ్రామాలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, BNS 163 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## అమరావతి రెండో దశకు శ్రీకారం

ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్ వంటి భారీ మౌలిక సదుపాయాలు నిర్మించాలన్నా భూమి అత్యవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారమే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, కేబినెట్ సమావేశంలో రెండో దశ భూ సమీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో భూసేకరణ చేపట్టబోయే గ్రామాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి గ్రామాలను అధికారులు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్య వివరాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కేబినెట్ పరిశీలించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 16,666 ఎకరాలతో పాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే మొదటి విడతలో రైతుల నుంచి సుమారు 34,000 ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. తాజాగా రెండో విడతలో మరో 20,000 ఎకరాలు సేకరించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్డీఏకు అప్పగించనున్నారు. దీంతో రాజధాని నిర్మాణం కోసం మొత్తం దాదాపు 70,000 ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది.

### రైతులు సహకరించాలి: సీఎం చంద్రబాబు

ఈ నేపథ్యంలోనే గురువారం సచివాలయంలో రాజధాని రైతులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో, రాజధాని అభివృద్ధికి రైతులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రైతుల సహకారం లేకపోతే అమరావతి కేవలం ఒక మున్సిపాలిటీగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత విభేదాలు, అనవసరమైన జేఏసీలతో సమస్యలు సృష్టించవద్దని, ప్రతి చిన్న విషయానికీ సోషల్ మీడియాలో చర్చ చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. రైతులంతా కలిసికట్టుగా ఒకే 'అమరావతి అభివృద్ధి కమిటీ'గా ఏర్పడి రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేబినెట్ నిర్ణయంతో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

## 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు

చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఈ తరహాలో ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అన్నారు.

### టెక్నాలజీ హబ్‌గా అమరావతి..

'అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దాంతో అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థికస్థితిని గుర్తించి కేంద్రం సహాయ సహకారాలు అందిస్తోంది. కేంద్రం సహకారంతో ఏపీలో పలు రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. రాజధాని అమరావతిని మరో స్థాయికి తీసుకెళ్లాలా పనులు చేసి చూపిస్తాం. దేశం మొత్తం గర్వపడేలా అమరావతిని తీర్చిదిద్దుతాం. టెక్నాలజీని అందిపుచ్చుకునే హబ్‌గా రాజధానిగా అమరావతిని మార్చుతాం. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం కానున్నాయి. రహదారులతో కనెక్టివిటీ పెరుగుతుంది. కంపెనీలు సైతం అమరావతి వైపు చూస్తున్నాయని' చంద్రబాబు అన్నారు.

### 2028 నాటికి అమరాతి పూర్తయ్యేలా పనులు..

ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ ఏర్పాటయ్యాక ప్రధాని మోదీ రాజధాని అమరావతి పనులను మళ్లీ శంకుస్థాపన చేసి పనులు రీస్టార్ట్ చేశారు. మార్చి 2028 నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అందుకు ముఖ్య కారణం ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అమరావతి నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులు అందించారు. తాజాగా రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల భవనాలకు నేడు శంకుస్థాపన చేశారు. ఒకేచోట ఏర్పాటు చేస్తున్న అన్ని కార్యాలయాలలో మొత్తం 6500 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. నిర్మలా సీతారామన్ తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉంది. ఏపీకి సరైన సమయంలో నిధుల కొరత లేకుండా చూస్తున్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ప్రపంచంలో తొలిసారి 15 బ్యాంకులకు శంకుస్థాపన

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, అమరావతి రాజధాని పునర్నిర్మాణంతో పూర్వ వైభవం పొందుతోందని పేర్కొన్నారు. నూతన రాజధాని అమరావతి ఆర్థికంగా మరింత పరుగులు పెట్టేందుకు ప్రపంచంలోనే తొలిసారిగా ఒకేసారి 15 బ్యాంకులకు శంకుస్థాపన చేసే అరుదైన కార్యక్రమం ఇది అని ఆమె తెలిపారు. రాజధాని అమరావతి కోసం త్యాగం చేసిన రైతుల పాత్రను ఎప్పటికీ మరిచిపోవద్దని, ఇక్కడ ఏర్పాటు చేస్తున్న బ్యాంకులు అటువంటి రైతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

దేశ వ్యాప్తంగా కూరగాయలకు, పండ్లకు డిమాండ్ పెరుగుతోందని ఆమె అన్నారు. రైతులు పండించిన పంటల మార్కెటింగ్ కోసం వారానికి రెండు లేదా మూడు సార్లు ప్రత్యేక రైళ్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏర్పాటు చేశారని నిర్మలా సీతారమన్ గుర్తుచేశారు. విభజన తర్వాత వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుండి పూర్తిగా సహకరించేందుకు ప్రధాని సిద్ధంగా ఉన్నారని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ(ఏఐ)కి సంబంధించి రాష్ట్రంలో రెండు జిల్లాలలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, దానికి బడ్జెట్ పరంగా కేంద్రం నుండి సహాయ సహకారాలు అందిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోసం క్వాంటం వ్యాలీ ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, సైన్స్ సబ్జెక్టుల పైన పూర్తిగా దృష్టి పెట్టేందుకు వీలుగా సైన్స్ ప్లానిటోరియం ఎడ్యుకేషన్ ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు 91 లక్షల జరిమానా విధించిన ఆర్బీఐ

హెచ్‌డీఎఫ్‌సీ ఉల్లంఘించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ముఖ్యంగా రుణాలపై వడ్డీ రేట్లు, కేవైసీ నిబంధనలు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్ వంటి అంశాలలో ఆర్బీఐ ఆదేశాలను పాటించలేదని తెలిపింది. ఒకే కేటగిరీ రుణాలకు పలు రకాల బెంచ్‌మార్కులను ఉపయోగించినట్లు తనిఖీల్లో తేలింది. అంతేకాకుండా, బ్యాంకుకు చెందిన ఒక అనుబంధ సంస్థ నిబంధనలకు విరుద్ధమైన వ్యాపారాన్ని నిర్వహించినట్లు ఆర్బీఐ గుర్తించింది. మరోవైపు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ) అయిన మన్న కృష్ణ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో పాలనాపరమైన లోపాలు ఉన్నట్లు ఆర్బీఐ కనుగొంది. ఆర్బీఐ నుంచి ముందస్తు అనుమతి లేకుండా డైరెక్టర్‌ను నియమించడం ద్వారా యాజమాన్యంలో మార్పులకు కారణమైనందుకు జరిమానా విధించింది. అయితే ఈ జరిమానాలు కేవలం నియంత్రణాపరమైన లోపాలకు సంబంధించినవేనని, వినియోగదారుల లావాదేవీల చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం చూపవని ఆర్బీఐ స్పష్టం చేసింది. కాగా, సెప్టెంబర్‌లో కూడా దుబాయ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అథారిటీ (డీఎఫ్ఎస్ఏ) అక్కడి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచ్ కొత్త ఖాతాదారులను చేర్చుకోకుండా నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## 150 కోట్లు దాటిన కోకాపేటలో ఎకరం భూమి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిర్వహించిన నియోపోలిస్ , గోల్డెన్ మైల్ లేఅవుట్‌లో భూమి వేలం రికార్డు సృష్టించింది. శుక్రవారం జరిగిన వేలంలో ప్లాట్ నంబర్ 15కు రూ.151.25 కోట్లు ఎకరం ధర పలికింది. దీన్ని జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ దక్కించుకుంది. అదే విధంగా ప్లాట్ నంబర్ 16కు రూ.147.75 కోట్లు ఎకరానికి ధర పెట్టి జాతీయ స్థాయి రియల్టీ భారతీయ కంపెనీ గోద్రెజ్ ప్రాపర్టీస్ దక్కించుకుంది. ఇప్పటి వరకూ వేలంలో హెచ్‌ఎండీఏకు మొత్తం రూ. 3,000 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. హెచ్ఎండీఏ ఈసారి నవంబర్ 24 నుంచి డిసెంబర్ 5 వరకు జరుగుతున్న ఫేజ్-3 భాగంలో 15, 16 ప్లాట్లను వేచి పెట్టింది.

ఈ ప్లాట్లు కోకాపేట్‌లోని నియోపోలిస్ లేఅవుట్‌లో ఉన్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హై-టెక్ సిటీకి సమీపంలో ఉన్నాయి. బేస్ ప్రైస్ రూ.99 కోట్ల పర్ ఎకర్‌గా ఉన్నప్పటికీ, డెవలపర్ల మధ్య తీవ్ర పోటీతో ధరలు 50% పైగా పెరిగాయి. ప్లాట్ నంబర్ 15 4.85 ఎకరాల విస్తీర్ణం. రూ.151.25 కోట్లు పర్ ఎకర్ ధరకు జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా సొంతం చేసుకుంది. మొత్తం ధర సుమారు రూ.734 కోట్లు. ప్లాట్ నంబర్ 16లో 5.12 ఎకరాలు. రూ.147.75 కోట్లు పర్ ఎకర్‌కు గోద్రెజ్ ప్రాపర్టీస్ సాధించింది.

మొత్తం ధర సుమారు రూ.756 కోట్లు. ఈ రెండు ప్లాట్లు మిక్స్‌డ్-యూజ్ డెవలప్‌మెంట్ రెసిడెన్షియల్, కమర్షియల్ కు అనుకూలంగా ఉన్నాయి. ఈ వేలంతో మొత్తం 44 ఎకరాల్లో 25 ఎకరాలు విక్రయమయ్యాయి. స్థానిక రియల్టీ గ్రూప్‌లలో ముందంజలో ఉన్న జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా, ఈ ప్లాట్‌తో కోకాపేట్‌లో లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. అపార్ట్‌మెంట్లు, ఆఫీస్ స్పేసెస్ ప్రాజెక్ట్‌ను గోద్రెజ్ ప్రకటించే అవకాశం ఉంది. ఈ వేలం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని రేపింది. గత వారం జరిగిన వేలంలో రూ.137 కోట్ల పర్ ఎకర్‌కు విక్రయమైనప్పటికీ, ఈసారి 150 కోట్ల మార్క్ దాటడం గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో భూమి ధరలను మరింత పెంచుతుందని నిపుణులు అంచనా. హెచ్ఎండీఏ మొత్తం 44 ఎకరాల్లో మిగిలిన ప్లాట్ల వేలం డిసెంబర్ 3, 5 తేదీల్లో జరగనున్నాయి. ఈ వేలాలతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 కోట్ల ఆదాయాన్ని ఆశిస్తోంది. ఈ డబ్బు రోడ్లు, మెట్రో ఎక్స్‌పాన్షన్, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

# అయ్యప్ప సొసైటీలో బిల్డర్లపై అక్రమార్కుల దౌర్జన్యం

## బెదిరింపులతో లక్షల్లో వసూళ్లు



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేర్లింగంపల్లి జోనల్ పరిధిలోని చందానగర్ సర్కిల్, అయ్యప్ప సొసైటీలో కొందరు అక్రమార్కులు బిల్డర్లను టార్గెట్ చేసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని స్థానిక బిల్డర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి నిర్మాణాలపై కంప్లైంట్‌లు ఇచ్చి, తరువాత అదే ఫిర్యాదులను ఆయుధంగా మార్చుకుని బిల్డర్లను బెదిరించి డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణం పేరుతో జిహెచ్ఎంసి అధికారులు భవనాన్ని సీజ్ చేయగానే, 'మాట మాట్లాడిస్తాం', 'కేసు తగ్గిస్తాం' అంటూ కొందరు వ్యక్తులు సర్కిల్‌లోకి ప్రవేశించి బిల్డర్ల నుంచి లక్షల్లో ముడుపులు డిమాండ్ చేస్తున్నారని తెలుస్తోంది. అధికారుల పేర్లు చెప్పి బెదిరింపులు చేయడం, పెద్దమనుషుల ప్రభావం ఉందని చెప్పడం రియల్‌ఎస్టేట్ వర్గాల్లో భయాందోళనలు పెంచుతోంది. ఈ రకమైన వసూళ్ల రాకెట్‌ను అరికట్టాలని, సీజ్‌ల పేరుతో జరుగుతున్న దౌర్జన్యాలను విచారించాలని స్థానిక బిల్డర్లు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# విద్యుత్ అంతరాయానికి చింతిస్తున్నాం



డిచ్ పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ పలు మండలాలలో 220 కె.వి డిచ్ పల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా 29-11- 2025 నాడు ఉదయం 10 గంటల నుంచి మధ్యానం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు కావున వినియోగదారులు అందరూ కుడా సహకరించగలరని కోరుతున్నాము. డిచ్ పల్లి, ఇందల్వాయి, జక్రాన్ పల్లి, ధర్పల్లి మండలాలకు,వాటి పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండబోదని విద్యుత్ అధికారుల ఇచ్చిన సమాచారం మేరకు సిహెచ్ హరిచంద్, డివిజనల్ ఇంజనీర్, ఆపరేషన్ డివిజన్ డిచ్ పల్లి ఇట్టి విషయాన్ని వినియోగదారు గమనించగలరు.

# అమ్మ నువ్వు లేని ఈ లోకంలో నేను ఉండలేనమ్మ

## తల్లి మృతదేహాన్ని చూసి తనువు చాలించిన కొడుకు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) మానేరు వాగులో దూకి తల్లి ఆత్మహత్య చేసుకోగా ఆ దుఃఖాన్ని తట్టుకోలేక కొడుకు వాగులో దూకి తనువు చాలించడం పలువురిని కంటతడి పెట్టించింది. తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మంచి కట్ల లలిత భర్త దేవరాజు దంపతులకు కుమారుడు అభిలాష్ 33, కూతుర్లు మౌనిక మానస ఉన్నారు ఇద్దరు కూతుర్లకు వివాహాలు జరిగాయి. ఎనిమిదేళ్ల క్రితం లలిత భర్త దేవరాజు మృతి చెందాడు. అభిలాష్ 2012లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి ప్రస్తుతం 17వ పోలీస్ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్నాడు. అభిలాష్ కు వివాహం చేయడానికి కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. భర్త మరణించినప్పటి నుంచి లలిత అనారోగ్యంతో బాధపడుతుంది. గురువారం ఇంట్లో నుంచి వెళ్లిన లలిత తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఇంతలో శుక్రవారం ఉదయం సిరిసిల్ల మానేరు వాగులు గుర్తుతెలియని మహిళ మృత దేహం లభ్యమయింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీయగా అది మంచి కట్ల లలితగా గుర్తించారు. తల్లి లలిత మృతదేహాన్ని చూసిన కొడుకు అభిలాష్ గుండె పగిలేలా విలపించాడు. పోలీసులు, స్థానికులు అందరూ చూస్తుండగానే, అతి తీవ్రంగా బాధపడ్డ అభిలాష్ ఒక్కసారిగా మానేరు వాగులు దూకాడు. అక్కడ ఉన్న వారిలో ఎవరికి ఈత రాకపోవడంతో అభిలాష్ ను కాపాడే ప్రయత్నం చేయలేదు. తల్లి మృతదేహాన్ని చూసి ఈ దారుణానికి పాల్పడ్డాడు అభిలాష్. పోలీసులు తల్లి లలిత కొడుకు అభిలాష్ మృతదేహాలను వెలికి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి కొడుకు ఇద్దరూ మృతి చెందడంతో తంగళ్ళపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం సాధించుకోవాలి

## బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్



ఓయూ (ప్రశ్న న్యూస్) ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్.ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం పని చేసిన గొప్ప సంఘసంస్కర్త అని బిసిలు పూలే స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించుకోవాలని బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే జీవిత చరిత్రను పాఠ్యంశాలలో చేర్చి భవితరానికి అందించాలని, అదేవిధంగా అటు పార్లమెంటులో, ఇటు అసెంబ్లీలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, అరవింద్, నాగరాజు,లక్ష్మణ్, విగ్నేష్,సుభాష్, శ్రీశైలం, శ్రీకాంత్, సైదులు, మహేష్, రాజేష్, కౌశిక్, నిఖిల్, వెంకటేష్, జితేందర్, చందు, రఘు, మధు, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నుంచి కామారెడ్డికి ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేదు

బాధపడ్డానని, తెలంగాణ అనే మరో కుటుంబం తనకు ఉందని, వారి కోసం ధైర్యంగా పనిచేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.?

### - బీసీ డిక్లరేషన్ ఇక్కడే ఇచ్చింది..

ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడ నుంచే కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని కవిత గుర్తుచేశారు. ఇక్కడి నాయకులు చెబితే నమ్మరని కర్ణాటక సీఎం సిద్ధిరామయ్యను తీసుకొచ్చి హామీలు ఇప్పించిందని, కానీ అదే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆమె విమర్శించారు. అయినప్పటికీ ప్రజలు వారి మాటలు నమ్మి గెలిపించారని, ఈ విషయమై ఎవరూ అడగరని కాంగ్రెస్ భావిస్తుందేమోనని, తాము జాగృతి తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు. గతంలో అసెంబ్లీలో పూలే విగ్రహం, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా టీచర్ దినోత్సవం చేసేలా తాము కృషి చేశామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ యథావిధిగా అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశామని, తమ పోరాటం ఫలితంగా మూడు బిల్లులు అడిగితే రెండు బిల్లులు తెచ్చారని, కానీ ఆ రెండు బిల్లులు కూడా రాష్ట్రపతి వద్ద ఆగిపోయాయని తెలిపారు. ఆ తర్వాత తాము రైల్ రోకో చేస్తామని వార్నింగ్ ఇస్తే మళ్లీ ఆర్డినెన్స్ తెచ్చారని, కానీ ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్దే ఆగిపోయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ లతో కొట్లాడుతూనే ఉంటామని, బీసీ రిజర్వేషన్ల సాధనలో జాగృతి ముందుంటుందని కవిత ప్రకటించారు.

### బీసీలకు మంత్రి పదవి లేదు, బడ్జెట్ ఇస్తలేరు..

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ఎంబీసీలకు మినిస్ట్రీ ఇస్తామని ప్రకటించి, దాని జోలికి కూడా పోలేదని విమర్శించారు. నాయి బ్రాహ్మణులు, రజకులకు ఇచ్చిన ఫ్రీ కరెంట్ బంద్ పెట్టారని, 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్నవారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అన్నారు గానీ, ఇప్పుడు ఫీజు చెల్లించకపోవడంతో బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బాధ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్నారు, తాము హైదరాబాద్‌లో పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా చేశామని పేర్కొన్నారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లతో బడ్జెట్ పెడతామని చెప్పిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ఏడాదిలో బీసీలకు 9 వేల కోట్లే బడ్జెట్ పెట్టిందని, అందులో సగం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు.రెండో ఏడాది 11 వేల కోట్లు బడ్జెట్ పెట్టినా కనీసం పావు వంతు కూడా ఖర్చు చేయలేదని, కనీసం రాజీవ్ యువ వికాసం లోనైనా పెద్ద ఎత్తున బీసీలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎంబీసీలకు కార్పొరేషన్ అన్నారు, దాని ఊసే లేదని, అన్ని కులాలకు ఫెడరేషన్లు అని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గారిని బీసీ ద్రోహిగా తాము ఇప్పటికే ప్రకటించామని, ఆయన ఇప్పటి వరకు కూడా ప్రధాని మోడీకి ఈ అంశంపై ఒక్క లేఖ రాయలేదని, అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకెళ్లలేదని విమర్శించారు. ఢిల్లీలో మాత్రం రెండు సార్లు ధర్నా చేస్తే రాహుల్ గాంధీ కూడా రాలేదని, వాళ్ల ధర్నాల కారణంగా నెట్ రిజల్ట్ జీరో ఉందని ఎద్దేవా చేశారు.

### ఎన్నికలు ఆపి రిజర్వేషన్లు సాధించిన జయలలిత

తమిళనాడులో జయలలిత 9 ఏళ్లు ఎన్నికలను ఆపి రిజర్వేషన్లు సాధించారని గుర్తుచేస్తూ, ఇంత అర్జెంట్‌గా పంచాయితీ ఎన్నికల అవసరమేముందని కవిత ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులు రావనుకుంటే దాని గురించి వారితో మాట్లాడాలని, కాంగ్రెస్‌కు బీసీలకు న్యాయం చేయాలనే తపన లేదని, అందుకే ఇంత తొందరగా ఎన్నికలు పెడుతున్నారని ఆరోపించారు. పార్టీల పరంగా సీట్లు అంటే కాంగ్రెస్ ఇచ్చిన చోటే బీఆర్ఎస్, బీజేపీ బీసీలకు సీట్లు ఇస్తుందా అని ప్రశ్నిస్తూ, ఏదో ఇచ్చినట్లు ఇచ్చి వారిని ఓడగొట్టాలన్న కుట్ర అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయే యాకుత్‌పుర సీటును బీసీకి ఇచ్చి ఓడగొట్టారని ఆమె విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అందరికన్నా మొదటి ద్రోహి బీజేపీ, రెండో ద్రోహి కాంగ్రెస్ అని, ఆ రెండు పార్టీలను తాము నిలదీస్తూనే ఉంటామని కవిత ప్రకటించారు.

### కామారెడ్డి, నిజామాబాద్‌కు ఒక చుక్క నీళ్లు రాలేదు

కాళేశ్వరంలో ప్యాకేజ్ 22 ద్వారా కామారెడ్డికి నీళ్లు ఇచ్చేందుకు ప్లాన్ చేశారని, అందుకు రూ. 1446 కోట్లు అవసరమైతే రూ. 450 కోట్లు మాత్రమే ఇచ్చారని కవిత తెలిపారు. మొత్తం 1500 ఎకరాల భూమి అవసరమైతే రెండో వంతు భూసేకరణ కూడా చేయలేదని, దీంతో కాళేశ్వరంతో కామారెడ్డికి ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రాలేదని, నిజామాబాద్‌కు కూడా కాళేశ్వరం నీళ్లు రాలేదని విమర్శించారు. ఒక్క సీజన్‌లో మాత్రమే హల్ది వాగు ద్వారా నీళ్లు ఇచ్చారని, కొండం చెరువు కెపాసిటీని తగ్గించారు కానీ ప్రాజెక్ట్ వ్యయం మాత్రం తగ్గించలేదని అన్నారు. కాళేశ్వరం 21, 22 ప్యాకేజీల కారణంగా ప్రజలకు మేలు జరగలేదని, కాంట్రాక్టర్లకు మాత్రమే డబ్బులు పోయాయని ఆరోపించారు. ప్యాకేజ్ 21, 22 కింద కాలువ డిజైన్‌కు వేల ఎకరాలు భూసేకరణ అవసరమైందని, అయితే భూసేకరణ ఎక్కువ లేకుండా డిజైన్లు మార్పించామని, ఫైప్డ్ వాటర్‌ను చెరువుల ద్వారా సప్లయ్ చేసే ప్రయత్నం చేశామని, కానీ ఇప్పటి వరకు కూడా కాళేశ్వరం నీళ్లు రాలేదని ఆమె వివరించారు. ఒక ప్రభుత్వం చేపట్టిన పనులు ఇంకో ప్రభుత్వం కొనసాగించాలని, కాళేశ్వరం పనులు కొనసాగించకపోతే కామారెడ్డికి వేరే ఏ మార్గంలో నీళ్లు తెస్తారో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో తెలంగాణ కోసం పరితపించామని, 'ఎక్కని కొండ లేదు, మొక్కని దేవుడు లేడు' అన్నట్లు అప్పుడు పనిచేశామని అన్నారు. రాష్ట్రం వచ్చాక కూడా ప్రజలు బాగుండాలని తాము చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తమకు ఒక్కటే చెప్పేవారని, ఒక రాష్ట్రం అస్తిత్వం, సంస్కృతికి వైభవం పోతే తిరిగి సాధించుకోవటానికి చాలా ఏళ్లు పడుతుందనే వారని, అందుకే తాము తెలంగాణ సంస్కృతి, వైభవాన్ని కాపాడేందుకు పోరాటం చేశామని చెప్పారు. అదే సమయంలో రాజకీయాల గురించి కూడా మాట్లాడామని, మన దేశంలో ఏ మార్పు రావాలన్నా రాజకీయాల ద్వారానే సాధ్యమని, అందుకే రాజకీయాలను ప్రభావితం చేస్తూ ప్రజలకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్నామని కవిత అన్నారు.

### ఎన్నికల కోడ్‌తో పర్యటనలో మార్పులు

జనం బాటలో భాగంగా ఇప్పటి వరకు 11 జిల్లాలు తిరిగామని, ఇంకా 21 జిల్లాలు పర్యటిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ రావటంతో కామారెడ్డి పర్యటన తర్వాత జనం బాటలో స్వల్ప మార్పులు ఉంటాయని, హైదరాబాద్, మేడ్చల్‌లో తమ పర్యటన కొనసాగుతుందని తెలిపారు. కామారెడ్డి పర్యటనలో భాగంగా జుక్కల్ లో నాగమడుగు, నిజాం సాగర్, నాగిరెడ్డి, లింగంపేట్ ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నామని, వాటికి పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని కవిత అన్నారు.

### వర్షాలతో నష్టపోతే సాయం చేయలేదు..

గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు మొత్తం కామారెడ్డి నీట మునిగిందని, దీంతో చాలా మంది ఇళ్లు కోల్పోయారు. వరి, పత్తి, సోయా, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని, 94 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఆగస్టు 27, 28 తేదీల్లో వర్షాలు పడితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సెప్టెంబర్ 4న పర్యటనకు వచ్చారని, వచ్చి వరదల కారణంగా చనిపోయిన వారికి రూ. 5 లక్షలు ఇస్తామని, దెబ్బ తిన్న పంటలు, పశువులు, ఇళ్లకు సంబంధించి పరిహారం ఇస్తామన్నారు. మళ్లీ 15 రోజుల్లో రివ్యూ కూడా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారని, కానీ 4 వందల ఇళ్లకు మాత్రమే 11 వేలు తక్షణ సాయం చేశారని, మిగతా వారికి ఒక్క పైసా కూడా రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి కూడా పోటీ చేశారని, కానీ కొండగల్ మీద చూపిన ప్రేమ కామారెడ్డి పై చూపటం లేదని, ఎందుకు కామారెడ్డిపై శీతకన్ను వివక్ష చూపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. లింగంపల్లి-కామారెడ్డి బ్రిడ్జి కొట్టుకుపోతే రెండు నెలలు పట్టించుకోలేదని, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డా సరే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.

### కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించారు.. కానీ ఏం లాభం

కామారెడ్డిలో వరద బురదకు కారణమైన వాళ్లు గతంలో బీఆర్ఎస్‌లో ఉండి ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్లారని, దీంతో అప్పుడు, ఇప్పుడు వారిపై చర్యలు తీసుకుంటలేరని అన్నారు. హైడ్రా లాంటి సంస్థ ఇక్కడ కూడా పెట్టి బురద శుభ్రం అయ్యేలా చూడాలని సీఎంను కోరారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన బీజేపీ నేత వెంకట రమణారెడ్డి ఏకంగా ఇద్దరు సీఎంలను ఓడించారని, కానీ ఆ తర్వాత మాత్రం ఆయన ఏమీ పనిచేయటం లేదని విమర్శించారు. కామారెడ్డికి వరదలు వస్తే బీజేపీ వాళ్లు పరేడ్ చూసినట్లు చూశారని, వాళ్లకు మన కష్టం పరేడ్ లాగా కనిపిస్తోందని, తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వటం లేదని అన్నారు. గుజరాత్, బీహార్‌లో వరదలు వస్తే కోట్ల రూపాయలు సాయం చేశారని, కామారెడ్డిలో మాత్రం వరదలు వస్తే పైసా ఇవ్వలేదని, బీజేపీకి తెలంగాణ అంటేనే పట్టదన్న విషయం ఈ సంఘటన ద్వారా తెలుస్తోందనన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే గెలిచేందుకు ఆపద మొక్కులు చాలా చెప్పారని, ఇప్పుడు అవి అడిగితే మీ ఆస్తులు మొత్తం అమ్ముకోవాల్సి వస్తుందనన్నారు. కనీసం ప్రజల కోసం సీఎంతో పోరాటం చేయాలని, బీజేపీ ద్వారా నిధులు వచ్చేలా చేయాలని, కాంగ్రెస్‌తో కొట్లాడాలని, ఎందుకు కాంప్రమైజ్ అవుతున్నారని కవిత ప్రశ్నించారు.

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా

# రైల్వే స్టేషన్ అభివృద్ధి

### - నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తామని వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

# సూర్యాపేట రణభేరికి ములుగు జిల్లా నుండి భారీగా కదిలిన కల్లుగీత కార్మికులు



ములుగు(ప్రశ్న న్యూస్) కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో కల్లుగీత రణభేరి బహిరంగ సభ కు 8మండలాల నుండి 1000 మంది గీత కార్మికులు హాజరు కావడం జరిగిందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈమెరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జిల్లానాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్.గాజుల ఈశ్వర్ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య గౌడ్ గండు సదయ్య తిప్రి సంపత్ గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్.గడ్డం రాజమొగిలి గౌడ్. తాళ్లపల్లి నరేందర్ గౌడ్. సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్ జక్కి రాజు గౌడ్ పాల వీరస్వామి గౌడ్ గట్టు రాజు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మిట్టు రవికి సేవా రత్న అవార్డు ప్రకటన

నిర్మల్, : అంతర్జాతీయ కర్ణాటక సంగీత నృత్య కళాకారుల సంఘం, ఆదిలాబాద్ వాసి, ప్రముఖ నృత్య, బాల కేంద్రం నిర్వాహకులు కళాకారుడు మిట్టు రవికి సేవా రత్న అవార్డు ప్రకటించింది. 20 ఏళ్లుగా జానపద, శాస్త్రీయ నృత్యంలో ఎంతో మందికి ఉచిత శిక్షణనిస్తూ జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దిన ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని 2026 జనవరి 7న చెన్నైలో జరిగే త్యాగరాయ కీర్తన నృత్యగాణ కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

ఖానాపూర్, : శుక్రవారం నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్, రత్నాపూర్ కాండ్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ప్రభాకర్ పరిశీలించారు.

విద్యుత్తు, తాగునీరు, ప్రహరీలు, మరుగుదొడ్లు వంటి వసతులను బూతులవారీగా తనిఖీ చేశారు. రెండవ విడతలో నిర్మల్ మండలంలోని 20 గ్రామపంచాయతీలకు, 170 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు: బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

ముథోల్, : నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జ్యోతిబాపూలే అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# రేణికుంటలో చెక్ పోస్ట్ ఏర్పాటు

కరీంనగర్, : తిమ్మాపూర్ మండలం రేణి కుంట టోల్ గేట్ వద్ద ఎల్ఎండి పోలీసులు రాత్రి చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు రోజు వారి కఠిన తనిఖీలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఎల్ఎండి, ఏఆర్ పోలీసులు, స్టాటిస్టికల్ టీం, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డబ్బు, మద్యం, బంగారం వంటి నిషేధిత రవాణా వస్తువులు పట్టుకుంటే సీజ్ చేసి విచారణ చేపడుతామని అన్నారు. అన్ని వాహనదారులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మానకొండూర్ లో రైతుల నిరసన: తరుగు పేరుతో మోసం

మానకొండూరు, : కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ లో 40 కిలోల బస్తాకు తరుగు పేరుతో 3 కిలోలు అదనంగా తూకం వేయడాన్ని నిరసిస్తూ రైతులు కరీంనగర్-వరంగల్ రహదారిపై ధర్నా చేపట్టారు.

రైస్ మిల్లర్లు, కొనుగోలుదారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. మానకొండూరు సిఐ సంజీవ్, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి 42 కిలోలు తూకం వేయాలని సూచించడంతో రైతులు తమ నిరసనను విరమించారు.

## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి**

**- జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే**



వేములవాడ (ప్రశ్న న్యూస్) సర్పంచ్ ఎన్నికల తొలి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.తొలి విడతలో భాగంగా ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీలు, వార్డులలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల, నూకలమర్రి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్సై చల్లా వెంకట్రాజం లతో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, నామినేషన్ సెంటర్ల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల దాఖల సమయంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అందరికీ విద్యను అందించేలా కృషిచేసినమహనీయుడు,తత్వవేత్త,సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణ చెక్ పోస్ట్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేడ్చల్ మున్సిపాలిటీ పుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది పూలే. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని.విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను,సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు .కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, గౌడవెల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు మురళీ గౌడ్, సందపురం శివ కుమార్ కురుమ, ఘనపురం మల్లేష్ మేడ్చల్ మండల మాజీ జెడ్పిటిసి శైలజా హరినాథ్, మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు చెర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, జాకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ వంజరి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంస్కరణల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే

**- పూలే 135వ వర్ధంతి - ఘన నివాళులర్పించిన బీసీ నేతలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ కోఠి బీసీ సంఘం భవనంలో ఉన్న పూలే విగ్రహానికి బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ, విద్యే సకల సమస్యలకు పరిష్కారమని భావించి పూలే పేదలకు విద్య అందించేందుకు పాఠశాలలు, రాత్రి బడులు స్థాపించి అణగారిన వర్గాలకు సేవ చేశారని తెలిపారు.అనంతరం పొలాస నరేందర్ మాట్లాడుతూ, మహాత్మా పూలే- సావిత్రిబాయి పూలే 40 ఏళ్ల పాటు చేపట్టిన సామాజిక ఉద్యమాలు సమాన హక్కులు, మహిళా విద్య, సామాజిక న్యాయానికి నిత్యస్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలు, సిద్ధాంతాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కొనసాగించాలని కోరారు.

## మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్,తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాట్ల పరిశీలన

### డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన పరిశీలన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందేలా కార్యాలయాల ఏర్పాటులో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సాధారణ ప్రజలు ఒకేచోట అన్ని ప్రభుత్వ సేవలు పొందే విధంగా కార్యాలయాల రూపకల్పన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యులు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి, వర్ధారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ రమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపులో జాప్యం

ఎంపీడీవో భవనంలోకి రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు విషయంలో జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎంపీడీవో భవనంలోకి తరలింపుకై జిల్లా కలెక్టర్ మధు చౌదరి ఎప్పుడో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, కాంగ్రెస్ నేతలు సైతం భవనాన్ని పరిశీలించారని, అయినా భవన తరలింపులో జాప్యం జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎలాంటి సౌకర్యాలు లేవని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోకి వెళ్లాలంటే వృద్ధులు వికలాంగులు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతూ ఉండడం, అద్దె మీద పడుతుండడం వల్ల ప్రజాధనం వృధా అవుతుందని, తక్షణమే రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎంపీడీవో భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**- పూలే స్ఫూర్తితో సమాన సమాజం సాధ్యం**

**- బహుజన సేన జిల్లా నేత : జింక శ్రీధర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు జింక శ్రీధర్ మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీ విద్యకు మార్గదర్శిగా సేవలందించారని కొనియాడారు. యువత పూలే దంపతుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు నేదూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నేదురి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది పసునూరి సుదర్శన్ తో రాష్ట్ర బార్ కౌన్సిల్ అభ్యర్థి పొన్నం భేటీ



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,మెట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ అభ్యర్థి పొన్నం అశోక్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పసునూరి సుదర్శన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, ప్రస్తుత ఎన్నికల పరిస్థితులు, న్యాయవృత్తికి సంబంధించిన అంశాలపై కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని బార్ కౌన్సిల్ అభ్యర్థి పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

**జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మేడ్చల్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పులపలు చేశారని రాష్ట్ర ప్రజలను దోచుకొని దాచుకున్నరని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించి అధికారానికి దూరం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని మునిగొండ శేఖర్ అన్నారు. నేడు ప్రజల కోసం మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉనప్పుడు ధనార్జన దెయ్యంగా దోచుకున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ కాలయాపన చేసిన నాయకులు ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తూ కాలం వెలదీస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులంతా ఐక్యతతో ముందుకు సాగాలని మునిగొండ శేఖర్ సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ తప్పక గుర్తించి ప్రోత్సహిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామపంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి




హైదరాబాదు(ప్రశ్న న్యూస్) ఓం ఉత్తరఖండ్ లో హరిద్వార్ పూజ్య రాందేవ్ బాబా స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ నెల 23 నుండి 27 వరకు శిక్షణ పొందినారు. దేశం మొత్తం నుంచి 2000 మంది శిక్షణ పొందిన వారిలో మన పాత నగరం నుంచి సరికొండ నాగేశ్వరావు, అల్లే సత్తయ్య శ్రీ సరస్వతీ శిశు మందిర్ కందికల్ గేట్ పాఠశాల ఆధ్వర్యంలో ఉచితంగా ధ్యానము ప్రాణాయామం సూర్య నమస్కారాలు ఆసనాలు ఆరోగ్య సమస్యల చిట్కాలు అనేకం నేటి సమాజంలో పెరుగుతున్న వత్తిడి వలన వచ్చే మానసిక వత్తిడి కి యోగ సాధన తో మానసిక ప్రశాంతత కొరకు ప్రతి రోజు ఉదయం 5-6 గంటలకు సాయంత్రం 7నుండి 8 గంటల వరకు ప్రతిరోజు నాగేశ్వరావు బస్తీ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా కులము మతము అభిప్రాయాలు లేకుండా ఈ యొక్క శిక్షణ ఇవ్వబడుతుంది. ఆసక్తి ఉన్నవాళ్లు ఈ యొక్క నిత్య సాధనకు సమయానికి యోగకు తగినట్టుగా దుస్తులు నీళ్ల బాటలు కాపీ పెన్ను మీ యొక్క యోగ బెడ్ షీట్ మ్యాట్ తో ( జంపకనా ఉంటుంది) రాగలరు ఒక గంట యోగఆరోగ్యవంతమైన వందేళ్ల జీవితం,ఒక గంట యోగ వందల రోగాల నివారణకు మార్గం మన ఆరోగ్యం మనపై కుటుంబానికి అభివృద్ధి కి ఆధారపడి ఉంది.

## భైరవుడికి ప్రత్యేక పూజలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కాల భైరవ అష్టమిని పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లిలో ఉన్న కాల భైరవ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాల భైరవుడికి అభిషేకం, ఆర్చన తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. అష్టమి సందర్భంగా స్వామివారిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే సకల పీడలు తొలగిపోతాయని ప్రతీతి అని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరారం జగన్ గౌడ్, శ్రీశైలం యాదవ్,సత్యపాల్ రెడ్డి. మహేశ్, రాంప్రసాద్, సచిన్, సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

## దేశంలో విద్య వ్యాప్తికి కృషి చేసిన మహాత్ముడు పూలే



నాచారం(ప్రశ్న న్యూస్) జ్యోతిరావు పూలే వర్ధంతిని మల్లాపూర్ లో బిఎస్పి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ కొండా అప్పారావు, అధ్యక్షులు మింద్రాల నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, జిల్లా ఇన్చార్జులు గౌడ సుదర్శన్ జ్ఞానేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మల్లాపూర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శుక్క దయానాథ్ , జిల్లా కోశాధికారి కసుకుర్తి శ్రీహరి, మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ మల్లెపోగు, విజయ్ రాజ్, ప్రధాన కార్యదర్శి బిర్రు యాకస్వామి, మల్కాజ్గిరి నియోజక వర్గం ఇంచార్జ్ గౌతమ్ రాజ్, అధ్యక్షులు కీసర రామకృష్ణ, జిల్లా నాయకులు కొప్పు రాజయ్య, జవహర్ నగర్ అధ్యక్షులు ప్రభాకర్, పీఎంసీ అధ్యక్షులు శ్రీనివాస్, రవికాంత్, ప్రవీణ్ మరియు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా చేగుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేసులో గుర్రాల సుధాకర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రానికి చెందిన ఫిషరీస్ మ్యాన్, కాంగ్రెస్ డైనమిక్ లీడర్ గుర్రాల సుధాకర్ చేగుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పోటీ చేస్తానని తెలియజేశారు ఇటీవల ఏప్రిల్ లో జరిగిన ఢిల్లీ బీసీ గర్జన మహాసభలో సీఎం రేవంత్ రెడ్డికి చేపలను బహుకరించి ఢిల్లీలో బీసీ గళం విప్పిన గుర్రాల సుధాకర్ మాస్ లీడర్ గా నార్సింగ్ మండల కేంద్రంలో దూసుకుపోతున్నాడు, సౌమ్యుడు అందరితో స్నేహంగా, కలుపుగోలుగా ఉండే సుధాకర్ రెడ్డి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరును సంపాదించుకున్నాడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవకాశం ఇచ్చినట్లయితే రైతులకు, వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## రామయంపేట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె గళ్ళ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా కేంద్రంలో రామాయంపేట మండలానికి చెందిన సుమారు 200 మంది బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు మనేగాళ్ళ రామకిష్టయ్య,స్థానిక క్రికెట్ క్రీడాకారుడు ఏలీయా గార్లతో సుమారు 200 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి కాంగ్రెస్ పార్టీని మండలంలో పటిష్టపరిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రబాత్ రావు, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి బైరామ్ కుమార్, సీనియర్ నాయకులు పుట్టి అక్షయ్, కమల్, సోషల్ మిడియా కోఆర్డినేటర్ రవికుమార్, పోచమ్మల గణేష్, సాకేత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించిన వైద్య బృందం

**- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరోగ్య శిబిరం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కార్తీక్ నేతృత్వంలో వైద్య బృందం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు సంపూర్ణ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.అలాగే నోటి పరిశుభ్రత, సరైన హ్యాండ్‌వాష్ టెక్నిక్, శీతాకాలంలో వచ్చే నిమోనియా,ఆస్తమా,అలర్జీ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల హాస్టల్‌ను సందర్శించిన వైద్య బృందయి విద్యార్థినులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన వేడి భోజనం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్‌కు సూచనలు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. కార్తీక్, సూపర్వైజర్లు టి. హేమలత, ఎస్.ఓ. లింగవ్వ, సబ్‌సెంటర్ ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి, స్కూల్ ఆరోగ్య కార్యకర్త ప్రసన్న, ఆశా కార్యకర్త లత,తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**- జిల్లా ఎస్పీ : మహేష్ బీ గితే**

**- ఫాజుల్‌నగర్ చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ**



వేములవాడ (ప్రశ్న న్యూస్) గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాజుల్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్‌లో వాహన తనిఖీలకు సంబంధించి నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించిన ఎస్పీ రిజిస్టర్లో పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో గమనించారు.తనిఖీల సమయంలో సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బులు, మద్యం లేదా ఇతర విలువైన వస్తువులు తరలిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ చల్లా వెంకట్రాజం,చెక్‌పోస్ట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి బీసీ బిడ్డ పూలే చరిత్రను అర్థం చేసుకోవాలే...

**- మహనీయులను విస్మరిస్తున్న కాంగ్రెస్ పాలకులు**

**- రాజ్యాంగం అనుసరించాలనే పోరాటం చేస్తున్నం**

**- కాంగ్రెస్సోళ్లు ఒక్కరినే పూజిస్తరు...వాళ్ల గురించే చెప్తరు**

**- మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే భవిష్యత్తు బాగుంటది**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు,. జ్యోతీరావు పూలే వర్థంతి సందర్భంగా మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి అంబేద్కర్ అర్థం అయిండు కానీ బీసీ వర్గాలకు పూలే అర్థం కాలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు మహనీయులను వాడుకుని అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పాలకులు అటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని, ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలని, ఇదే విషయాన్ని ఆనాడు పూలే చెప్పారన్నారు. రాముడు కృష్ణుడి చరిత్ర తాల పత్ర గ్రంథాల్లో రాసి ఉందని పురోహితులు చెప్తే మనకు తెలుస్తుందని, కానీ ఆనాడు పరిపాలించిన బ్రిటిష్ పరిపాలన అనంతరం వచ్చిన రాజ్యాంగంలో పూలే చరత్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అప్పటి చరిత్రనే పూలే చరిత్ర ఉందని కానీ ఇప్పటి వరకు మనం అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపెరిగిన తరుణంలో యూట్యూబ్‌పెన్ చేస్తే అన్ని విషయాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. తన పుట్టుక గురించి ఎవరికి తెలియకపోయినా తన చావు మాత్రం గొప్పగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అనుసరించే అన్ని అమలు చేయాలన్నదే తన పోరాటం అని ఆయన తెలిపారు. తాను



ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్తున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్‌లు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప, కేవలం మనమే ఎదుగాలని చూడద్దని ఆయన సూచించారు.ఒక కవి, ఒక సైంటిస్టు, ఒక డాక్టర్, ఫిలాసఫర్ కలిస్తే జ్యోతిరావుపూలే అని అంత గొప్ప మహనీయుడని ఆయన అభివర్ణించారు, ఆనాడే వ్యవసాయం,చదువు మట్టి గురించి గొప్పగా ఆలోచన చేశారన్నారు, ఆనాడు బ్రాహ్మణులు నడిపిన పత్రికల్లో సైతం పూలే ఆలోచనలను రాశారని, అంత గొప్ప మహనీయుడి గురించి మనం అర్థం చేసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.చదువు సంస్కారం భవిష్యత్ కోసమేనని చెప్పిన మహనీయుడని వివరించారు. వర్షాధారిత పంటలతో ప్రమాదం అని, చెరువులు, కుంటలు బావులు తవ్వడంతో పాటు గుట్టలపై చెక్‌డ్యాంలు నిర్మించుకోవాలని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. ఓపెన్ కాస్ట్ సందర్శనలో బాల గోపాల్ సైతం పూలే మాటలనే గుర్తు చేశారన్నారు. మహనీయులను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్సోళ్లు కేవలం ఒక్కరినే పూజిస్తారని, వారి గురించే చెప్తరని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికి తాను ప్రతి రోజు మహనీయుల గురించే ఆలోచన చేస్తానని, పూలే చరిత్రలోని 65 అధ్యాయాల్లో 45 అధ్యాయాలు విన్నానని తెలిపారు. పూలే, అంబేద్కర్‌లను అర్థం చేసుకుని రేపటి తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులకు తనను ద్వేషిస్తారని, ఆనీ ఎందుకు ద్వేషిస్తున్నారో తెలియని, అలాగే తమ నాయకుడిని పొగుతారని, ఎందుకు పొగుడుతున్నారో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. భవిష్యత్ గురించి గొప్పగా ఆలోచన చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగం అందించిన అంబేద్కర్‌ల చరిత్ర తెలుసుకుని వారిని అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం జ్యోతిరావు సావిత్రీబాయి పూలే చిత్రపటాలను పలువురికి అందజేశారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**సమిష్టిగా పనిచేసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా**

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాల్లో సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి హొదాలో వనమా వెంకటేశ్వరరావు గ్రామస్థాయి ఎన్నికల అంశంపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ p, మండల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఏకపక్ష నిర్ణయాలతో అభ్యర్థులను నిర్ణయించరని, అందరి అభిప్రాయాల ద్వారా సెలెక్ట్ చేసుకోవాలని సూచించారు. విభేదాలు విడనాడి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అలాగే అధిక సంఖ్యలో వార్డు సభ్యులు కూడా గెలిపించుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఖండించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకుపోతే అవి ఈ ఎన్నికల్లో ప్రభావాలు చూపుతాయన్నారు. చివరి రక్తం బొట్టు ఉన్నంతవరకు వనమా కుటుంబం రాజకీయాల్లో ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో వనమా కుటుంబం ఉంటుందని, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు, కేటీఆర్ ల నాయకత్వంలో ముందుకు నడుస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని సుందరవనంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామ సర్పంచి పదవి నుంచి ఎమ్మెల్యే, మంత్రి పదవులు నిర్వహించిన తాను నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయగలిగామన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా సమావేశంలో మాజీ ఎంపీపీ లు భూక్య సోనా, బాదావత్ శాంతి,



సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు కనగాల బాలకృష్ణ, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాష, మండల మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే...

**- మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు**

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. అంతేగాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజీ అంటే అభిమానం ఎక్కువని శివాజీ, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ, ,పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్,చంద్రు రాజమల్లు, దొరగొర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్,కొత్త శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, బాలాజీ, మబ్బు తిరుపతి, భూడి ద రంజిత్, ఎరుకల రమేష్ బాబు, ఫయిం, ఇల్లుటం రమేష్, పసుల ప్రసాద్, తాళ్ల



సత్యనారాయణ, సవాయి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- గ్రామాల భవిష్యత్తుకై బీజేపీ అభ్యర్థులను గెలిపించండి**

**- భాజపా సీనియర్ నేత, కరీంనగర్ మాజీ మేయర్ : సునీల్ రావు**

గంగాధర (ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీల అభివృద్ధికి రానున్న స్థానిక ఎన్నికలు కీలకమని, ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు.గంగాధర మండల కేంద్రంలో మండల బీజేపీ శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే కరీంనగర్ లోక్‌సభ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తమ ఎంపీ కోటా నిధుల నుంచి ఒక్కో గ్రామానికి రూ.10 లక్షలు అభివృద్ధి కోసం కేటాయిస్తామని హామీ ఇచ్చారని సునీల్ రావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటును కారణంగా చూపుతూ గ్రామాభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో విఫలమవుతోందని విమర్శించిన ఆయన, గ్రామాల్లో కొనసాగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే



గంగాధర మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు రూ.3 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గ్రామీణ రహదారులు,మౌళిక సదుపాయాల అభివృద్ధి సడక్ యోజన, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కొనసాగుతోందని పేర్కొన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామాలను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, పెంచాల రాములు,వొడ్నాల రాజు,హర్ష రాజు,వీరేందర్ రెడ్డి, దయ్యాల ప్రణయ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపాలని హైకోర్టు ఉత్తర్వులు

- డీసీకి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు
- ప్రభుత్వ స్థలంలో అనుమతి ఇచ్చిన లంచాల అధికారులు
- లంచాలకు ప్రభుత్వ నిబంధనలు తాకట్టు పెడుతున్న అవినీతి అధికారులు
- అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోవాలని స్థానికల డిమాండ్





**నాచారం(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో అధికారుల అవినీతి తీవ్ర స్థాయికి చేరింది. ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జాదారులకు అంటగట్టి అనుమతులు ఇస్తూ భారీగా లంచాలు దండుకుంటున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసిన అసలు



పట్టించుకోవడం లేదు లంచాలు లంచాలు లంచాలు అన్న జపం చేస్తూ అధికారులు ప్రభుత్వానికి టోకరు పెడుతున్నారు. ఇందులో భాగంగా కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని వెస్లీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలు పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్లు జి.కృష్ణారెడ్డి, బి.ఇమ్మాన్యుయేల్ (వెస్లీ స్కూలు రిటైర్డు అధ్యాపకుడు) దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన అనంతరం ఈనెల 20న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్సేన్రెడ్డి ఈమేరకు షోకాజ్ నోటీసు బిఫోర్ అడ్మిషన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు సదరు నిర్మాణాన్ని వెంటనే ఆపాలని, అవసరమైతే భవనాన్ని సీజ్ చేయాలని కోర్టు ఆదేశించింది. అంతేకాకుండా సదరు భవనానికి కరెంటు, డ్రైనేజ్ వంటి ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి కనెక్షన్లు ఇతర రిజిస్ట్రేషన్లు జరుగుతున్న చేయకూడదని, దక్షిణ మండల విద్యుత్ సంస్థను కోర్టు ఆదేశించింది. కాగా ప్రస్తుతం భవన నిర్మాణం జరుగుతుంటే వెస్లీ స్కూల్ వద్ద సర్వే నెంబర్ 105, 106 స్థలంలో 95 గజాల ప్రభుత్వ / బఫర్ జోన్ స్థలం ఆక్రమణకు గురైందని పేర్కొంటూ జిహెచ్ఎంసి కోర్టుకు నివేదిక అందజేసింది. కోర్టు ఉత్తర్వులు అధికారులకు అందజేత రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు స్కూలు పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని, నిర్మాణ భవనాన్ని వెంటనేసీజ్ చేయాలని నాచారం అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈమేరకు వారు జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డీసీ జగన్, డీసీపీ కృష్ణమోహన్ ను కలిసి కోర్టు ఆదేశ ప్రతులను అందజేశారు. అయితే కాప్రా సర్కిల్ అధికారులు మొదటి నుండి అక్రమ నిర్మాణదారునికి పూర్తిగా సహకరిస్తున్నారని గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని చివరికి కోర్టుని ఆశ్రయించి స్థలాన్ని రక్షించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ లో జోనల్ సిపి గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ యాదవ్ అవినీతి అక్రమాలకు అంతం లేదని ఏసీబీ అధికారులు ఇలాంటి అవినీతి అధికారిని ఎందుకు వదిలేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొన్న అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో అవినీతి అక్రమాలపై కోర్టు మెట్లు ఎక్కితే కానీ న్యాయం జరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

### కోర్టు కాపీలు అధికారులకు అందజేసిన స్థానికులు

### న్యాయం గెలుస్తుంది..

హైకోర్టు ఆదేశాలు రావడంతో స్థానికులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నందికొండ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే అడ్డుకోవలసిన అధికారులు వాళ్లకు సహకరించి అక్రమ మార్గంలో లంచాలు తీసుకొని అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఇలాంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కనుమరుగు కాక తప్పయని పేర్కొన్నారు. వెస్లీ స్కూల్ విద్యార్థుల కోసం దారిని కూడా ఏర్పాటు చేయాలని, బస్తీ వాసులు ఏకమై డబ్బులు ఏర్పాటు చేసుకొని కోర్టును ఆశ్రయించడం వలన ఈరోజు ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం జరిగిందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అయ్యేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో పత్రాలు పరిశీలించక అనుమతులు ఇచ్చిన జోనల్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వాళ్లపైన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ఇన్చార్జిలు రాకపోవడం చర్చనీ అంశంగా మారింది. పేరుకు ప్రజాసేవ అని చెప్పుకునే నాయకులు ప్రజలకు సమస్య వచ్చినప్పుడు రాజకీయాల పేరుతో తప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ఇలాంటి నాయకులను నమ్మి భవిష్యత్తులో గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటారన్న నమ్మకం అస్సలు లేదన్న గుసగుసలు వినిపించాయి. మరి ప్రజలకు సమస్య వచ్చినప్పుడు కనిపించని నాయకులు ఎలా నాయకులు అయినారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.

## తమిళనాడులో కీలక పరిణామం..
## టీవీకేలో చేరిన ఏఐఏడీఎంకే మాజీ నేత

చెన్నై: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పెట్టుకొని టీవీకే అధ్యక్షుడు విజయ్ రాజకీయాలను ముందుకు దూసుకెళ్తున్నాడు. తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ఇంకా ఏడు నెలల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే మాజీ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నాయకుడు కె.ఎ. సెంగుట్టైయన్ తన మద్దతుదారులతో కలిసి గురువారం తమిళగ వెట్రి కళగం పార్టీలో చేరారు. గోబి చెట్టిపాళయం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఒక రోజు తర్వాత ఆయన టీవీకే చీఫ్ విజయ్ను కలిసి పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఈరోడ్ జిల్లాలో బలమైన పట్టున్న సెంగుట్టైయన్ రాక, రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేకు అదనపు బలాన్ని చేకూర్చవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే టీవీకే చీఫ్ విజయ్ సెంగుట్టైయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన రాజకీయ అనుభవం, దశాబ్దాల క్షేత్రస్థాయి పనితీరు తమ పార్టీకి గొప్ప బలం అవుతుందని విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ వీడియోలో విజయ్ మాట్లాడుతూ.. "50 ఏళ్ల పాటు ఒకే ఉద్యమంలో ఉన్న సోదరుడు సెంగుట్టైయన్కు, ఆయనతో పాటు చేరిన ప్రతి ఒక్కరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నాను. ఎంజీఆర్, జయలలిత వంటి గొప్ప నాయకులిద్దరూ రాజకీయ రంగంలో విశ్వసించిన వ్యక్తి ఆయన. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఆయన అనుభవం టీవీకేకి గొప్ప బలంగా మారుతుంది" అని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా అక్టోబర్లో ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన సెంగుట్టైయన్, జనరల్ సెక్రటరీ ఎడప్పాడి కె. పళనిస్వామి పార్టీలో నియంతలా వ్యవహరిస్తున్నారని బహిరంగంగా విమర్శించారు. తన బహిష్కరణను కోర్టులో సవాల్ చేస్తానని కూడా ఆయన ప్రకటించారు.

## 70 ఏళ్లుగా రోడ్డు లేక
## అజ్మీర మాంగ్యాతండా ప్రజల నరకం!

వరంగల్ ఈస్ట్, : నెక్కొండ మండలం అజ్మీర మాంగ్యాతండా గ్రామ ప్రజలు 70 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీగా ఏర్పడినప్పటి నుంచి ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో, ఎన్నికలప్పుడు మాత్రమే నాయకులు, అధికారులు గ్రామాన్ని పట్టించుకుంటారని, ఆ తర్వాత మర్చిపోతారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు లేకపోవడం వల్ల పాఠశాలలు, ఆసుపత్రులకు వెళ్లడంతో పాటు పెళ్లి సంబంధాల విషయంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామం పరిస్థితి చూసి ఎవరూ ముందుకు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డిఫెన్స్ డ్రైవింగ్తో ప్రమాదాల నివారణ

వరంగల్ వెస్ట్, : ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏటా సుమారు వెయ్యికి పైగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వందల సంఖ్యలో మృత్యువాత పడుతుండగా, వేల మంది క్షతగాత్రులవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు 80 శాతం మానవ తప్పిదాలేనని పోలీసులు చెబుతున్నారు. డిఫెన్స్ డ్రైవింగ్తో వీటిని చాలావరకు తగ్గించవచ్చని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇటీవల డీజీపీ శివధర్రెడ్డి స్వయంగా ఈ విధానంపై పోలీసులకు అవగాహన కల్పించారు.

## పోలీసుల వలలో నకిలీ అనిశా అధికారి?

వర్ధన్నపేట, : అతడో అజ్ఞాత వాసి. ఎవరైనా ప్రభుత్వ అధికారి లేదా ఉద్యోగి లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు చిక్కితే మరుసటి రోజు ఇతడు రంగంలోకి దిగుతాడు. అనిశాకు చిక్కిన వారిని లక్ష్యంగా చేసుకుంటూ ఫోన్లు చేస్తూ అనిశా పేరుతో బెదిరింపులకు, భయభ్రాంతులకు గురిచేసి అందినంత దండుకుంటాడు. గత నెలలో ఆర్టీఏ కార్యాలయంలో పనిచేసే ఎంవీఐకి ఫోన్ చేసి అనిశా అధికారినంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. అతని మాటలకు భయపడి అడిగినంత నగదును అజ్ఞాత వ్యక్తి చెప్పిన ఖాతాల్లోకి మళ్లించాడు. దీనిపై మిల్స్కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## పంచాయతీ నుంచి తొలి అడుగు

భూపాలపల్లి, : జిల్లా, రాష్ట్రస్థాయి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన పలువురు నాయకులు గ్రామ ప్రథమ పౌరులుగా తమ రాజకీయ ప్రస్థానం ప్రారంభించినవారే.. ఒకరు సర్పంచి నుంచి ఎమ్మెల్యేగా, ఎంపీగా మరికొందరు సర్పంచి మొదలుకొని మండల స్థాయి పదవులతో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా విజయం సాధించి రాష్ట్ర మంత్రులుగా పదవులు అధిరోహించారు. వీరిలో ప్రస్తుతం కొందరు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండగా మరికొందరు పరోక్షంగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు.

## వర్క్షాప్ నుంచి కాపర్ వైర్ చోరీ

ఆదిలాబాద్, : ఆదిలాబాద్ విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలోని రూరల్ వర్క్షాప్లో చోరీ జరిగింది. దుండగులు వర్క్షాప్లోకి చొరబడి ఏడు ట్రాన్స్ఫార్మర్ జాబ్లలోని సుమారు రూ. 3.5 లక్షల విలువైన కాపర్ తీగలను దొంగలించారు. ఈ ఘటనపై సీఐ సునిల్ కుమార్, ఎస్సై అశోక్ చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీ, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు.

## ఈనెల 30న ఆరట్టు మహోత్సవం

బోథ్, : ఆదిలాబాద్లోని గోపాల కృష్ణ మఠం నుండి ఈనెల 30న బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయం ఆధ్వర్యంలో ఆరట్టు మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సంతోష్ శర్మ తెలిపారు. శుక్రవారం మఠాధిపతి యోగానంద సరస్వతితో కలిసి ఆయన మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు శబరిమల మాజీ మెల్ శాంతి శ్రీ శంకరన్ నంబూద్రి హాజరవుతారని, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మిట్టు రవికి సేవా రత్న అవార్డు ప్రకటన

నిర్మల్, : అంతర్జాతీయ కర్ణాటక సంగీత నృత్య కళాకారుల సంఘం, ఆదిలాబాద్ వాసి, ప్రముఖ నృత్య, బాల కేంద్రం నిర్వాహకులు కళాకారుడు మిట్టు రవికి సేవా రత్న అవార్డు ప్రకటించింది. 20 ఏళ్లుగా జానపద, శాస్త్రీయ నృత్యంలో ఎంతో మందికి ఉచిత శిక్షణనిస్తూ జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దిన ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని 2026 జనవరి 7న చెన్నైలో జరిగే త్యాగరాయ కీర్తన నృత్యగాణ కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

ఖానాపూర్, : శుక్రవారం నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్, రత్నాపూర్ కాండ్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ప్రభాకర్ పరిశీలించారు. విద్యుత్తు, తాగునీరు, ప్రహరీలు, మరుగుదొడ్లు వంటి వసతులను బూతులవారీగా తనిఖీ చేశారు. రెండవ విడతలో నిర్మల్ మండలంలోని 20 గ్రామపంచాయతీలకు, 170 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు:
## బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

ముథోల్, : నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జ్యోతిబాపూలే అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## రేణికుంటలో చెక్ పోస్ట్ ఏర్పాటు

కరీంనగర్, : తిమ్మాపూర్ మండలం రేణి కుంట టోల్ గేట్ వద్ద ఎల్ఎండి పోలీసులు రాత్రి చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు రోజు వారి కఠిన తనిఖీలు కొనసాగనున్నట్టు తెలిపారు. ఎల్ఎండి, ఏఆర్ పోలీసులు, స్టాటిస్టికల్ టీం, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డబ్బు, మద్యం, బంగారం వంటి నిషేధిత రవాణా వస్తువులు పట్టుకుంటే సీజ్ చేసి విచారణ చేపడుతామని అన్నారు. అన్ని వాహనదారులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

## మానకొండూర్ లో రైతుల నిరసన:
## తరుగు పేరుతో మోసం

మానకొండూరు, : కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ లో 40 కిలోల బస్తాకు తరుగు పేరుతో 3 కిలోలు అదనంగా తూకం వేయడాన్ని నిరసిస్తూ రైతులు కరీంనగర్–వరంగల్ రహదారిపై ధర్నా చేపట్టారు. రైస్ మిల్లర్లు, కొనుగోలుదారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. మానకొండూరు సిఐ సంజీవ్, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి 42 కిలోలు తూకం వేయాలని సూచించడంతో రైతులు తమ నిరసనను విరమించారు.

## నేటి నుంచి వ్యాసెక్టమీ క్యాంపులు

హుజూరాబాద్, : కరీంనగర్ జిల్లాలో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు వ్యాసెక్టమీ ఆపరేషన్ల క్యాంపు నిర్వహించబడుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు.
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో పురుషులకు కోత కుట్టులేని వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ చేయబడును. అర్హులైన దంపతుల నుంచి పురుషులందరూ ముందుకు వచ్చి కుటుంబ నియంత్రణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: ఎస్పీ

చొప్పదండి, : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల, నుకలమర్రి గ్రామాలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, BNS 163 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## వర్క్షాప్ నుంచి కాపర్ వైర్ చోరీ

ఆదిలాబాద్, : ఆదిలాబాద్ విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలోని రూరల్ వర్క్షాప్లో చోరీ జరిగింది. దుండగులు వర్క్షాప్లోకి చొరబడి ఏడు ట్రాన్స్ఫార్మర్ జాబ్లలోని సుమారు రూ. 3.5 లక్షల విలువైన కాపర్ తీగలను దొంగలించారు. ఈ ఘటనపై సీఐ సునిల్ కుమార్, ఎస్సై అశోక్ చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీ, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు.

## ఈనెల 30న
## ఆరట్టు మహోత్సవం

బోథ్, : ఆదిలాబాద్లోని గోపాల కృష్ణ మఠం నుండి ఈనెల 30న బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయం ఆధ్వర్యంలో ఆరట్టు మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సంతోష్ శర్మ తెలిపారు. శుక్రవారం మఠాధిపతి యోగానంద సరస్వతితో కలిసి ఆయన మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు శబరిమల మాజీ మెల్ శాంతి శ్రీ శంకరన్ నంబూద్రి హాజరవుతారని, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## గ్రామ అభివృద్ధికి, సమస్యల
## పరిష్కారానికి హామీ

మెదక్,: తోగుట మండలం గుడికందుల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొల్ల పద్మ, గ్రామస్తులను ఆదరించి గెలిపించాలని శుక్రవారం విజ్ఞప్తి చేశారు. గెలిస్తే గ్రామ అభివృద్ధికి, ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు పనిచేస్తానని, ముఖ్యంగా కోతులు, వీధి కుక్కల బెడద నుండి శాశ్వత పరిష్కారం చూపుతానని, తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఆడబిడ్డగా ఆదరించాలని ఆమె కోరారు.

## సబ్బుబిళ్లపై పూలే చిత్రంతో
## గజ్వేల్ కళాకారుడి వినూత్న నివాళి

గజ్వేల్, : గజ్వేల్ కు చెందిన భక్తిరత్న, జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు, వెనుకబడిన కులాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు, మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని సబ్బు బిళ్ళపై అద్భుతంగా చిత్రించి తన అభిమానాన్ని చాటుకున్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.

## కోతుల దాడిలో గాయపడిన మహిళ

నర్సాపూర్, : మహిళా రైతుపై కోతుల గుంపు దాడి చేసిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చండి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చండి గ్రామానికి చెందిన ఉప్పరి హంసమ్మ (55) ధాన్యం కొనుగోలుకేంద్రంలో ధాన్యాన్ని ఆరబెట్టి ఇంటికి వెళుతుండగా కోతుల గుంపు ఆమెపై దాడి చేసింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హంసమ్మను తూప్రాన్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం అక్కడినుంచి హైదరాబాద్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## పంచాయితీ ఎన్నికల పోరు
### నామినేషన్ల జోరు కొనసాగుతోంది




ఆలంపూర్, : జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల్ పరిధిలోని గట్టు మండలం, మిట్టదొడ్డి గ్రామంలో పంచాయితీరాజ్ ఎన్నికల మొదటి విడతలో భాగంగా రెండోవ రోజు భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ అభ్యర్థుల మద్దతుదారులతో గ్రామ పంచాయితీలు సందడిగా మారాయి. అధికారులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో నిలబడే హక్కు ఉందని, ఆదర్శవంతమైన, నీతి నిజాయితీ గల నాయకులను ఎన్నుకునే బాధ్యత ఓటర్లదేనని తెలిపారు. మద్యం, డబ్బులకు లొంగకుండా మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

# స్థానిక సంస్థల్లో పోటీచేసే ఆభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలి

**నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి**

**కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నామినేషన్ పత్రాల్లో ఏవైనా సర్టిఫికెట్లు సమర్పించకపోతే చెక్ లిస్టులో రాసిచ్చి నామినేషన్ చివరి రోజు వరకు తప్పనిసరిగా అందివ్వాలి వచ్చిన నామినేషన్ను టీ పోల్స్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలి ఎన్నికల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ ను ఏర్పాటు చేయాలి రెండవ పేజ్ ఎన్నికల కోసం అధికారుల సిద్ధంగా ఉండాలి .గూగుల్ మీట్లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లాల ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో అదనపు కలెక్టర్ నగేష్ ,జెడ్పిసిఓ ఎల్లయ్య ,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లతో కలిసి ఎంపీడీవోలు, ఆర్వోలు ఏఆర్వోలకు తగు సలహాలు సూచనలు అందించారు. సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో పోటీచేసే ఆభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలి నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలనీ సూచించారు.నామినేషన్ పత్రాల్లో ఏవైనా సర్టిఫికెట్లు సమర్పించకపోతే చెక్ లిస్టులో రాసిచ్చి, నామినేషన్ చివరి రోజు వరకు తప్పనిసరిగా అందివ్వాలన్నారు. ఎన్నికల అధికారులు వచ్చిన నామినేషన్ను టీ పోల్స్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు.ఎన్నికల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. రెండవ పేజ్ ఎన్నికల కోసం అధికారుల సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

# పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ జరగాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల రెండో రోజు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంగం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు అధికంగా ఉంచాలని, నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం.

**మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు,మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ శుక్రవారం మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు.ఆయన ఆశయ సాధనకు కృష చేస్తామన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందంజ వేయడానికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. నవనిర్మాణ వెనుకబడిన జాతుల వారి కోసం పోరాటం చేసిన సమరయోధుడు మహాత్మజ్యోతిరావుపూలే అని మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ కొనియాడారు.

# జ్యోతిరావు పూలే కు నివాళులర్పించిన సురేష్ లాల్



తార్నాక (ప్రశ్న న్యూస్) జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా లాలాపేట కార్తీక గార్డెన్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆర్టిఏ సభ్యుడు సురేష్ లాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ లాల్, ఆటో శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, సాయి బాబా, ప్రవీణ్, మంత్రి తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ పాఠశాలలో టీచర్ల కొరత.

**టీచర్లు లేక విద్యార్థులకు చదువు సకాలంలో అందక నాన్న తిప్పలు.**

**మంత్రి గారి తండ్రి పేరు గల కాలనీలో అధికారుల నిర్లక్ష్యం.**

**ప్రైమరీ స్కూల్లో బడుగు బలహీన వర్గాలు చదువుకోవడమే శాపమా.?**





మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు 23 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా మూడు నెలల కిందట ఒక ఉపాధ్యాయురాలు పదోన్నతిపై వెళ్లారు . దీంతో ప్రస్తుతం పాఠశాలలో ఒకే ఉపాధ్యాయురాలు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నది ఈ ఉపాధ్యాయురాలు సెలవు మీద వెళ్తే పాఠశాల బందు చేయాల్సిందే. పాఠశాలలో రెండు గదులు ఉన్నప్పటికీ టీచర్ లేకపోవడంతో వరండాలోనే చదువు చెప్తున్నారు విద్యార్థులకు చదువు అర్థం కాక బాధ పడుతున్నారు తల్లితండ్రులు కూడా ఇన్ని రోజులైనా ఇంకొక ఉపాధ్యాయుడిని ఇంకా నియమించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు స్వయంగా మంత్రి గారి తండ్రి పేరు మీద గల కాలనీలో ఈ పాఠశాలలో టీచర్ లేకపోవడం ఈ శ్రీపాద కాలనీ ప్రజల దురదృష్టకరం. ఇప్పటికైనా మంత్రి దృష్టి పెట్టి మరొక టీచర్ ను వెంటనే నియమించితే ఈ కాలనీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

# ఒలంపియాడ్ టెస్టులో విజయకేతనం ఎగురవేసిన మంథని విద్యార్థులు

**ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్టులో ప్రతిభ చాటినారు.**

**మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు**






మంథని ( ప్రశ్న న్యూస్) మంథని బాలికల ఉన్నత పాఠశాల లో గురువారం నిర్వహించిన మండల స్థాయి ఆంగ్ల విద్యా ప్రదర్శన భాషా నైపుణ్య పోటీలలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. జూనియర్ విభాగంలో జె తనుశ్రీ 8వ తరగతి మొదటి స్థానంలో నిలిచింది. సీనియర్ విభాగంలో వి.విక్రాంత్ 10వ తరగతి మొదటి స్థానంలో నిలిచాడు. ఆంగ్ల ఉపన్యాస పోటీ జూనియర్ విభాగంలో డి.సాయి దివ్య మనస్విని 8వ తరగతి మొదటి స్థానంలో నిలిచింది. వీరు వచ్చే నెల 18న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఆంగ్ల ఉపాధ్యాయులు రవీందర్, శేషాద్రి, ఉమా మహేష్, ఉపాధ్యాయ బృందం పిడి కొమరోజ్ శ్రీనివాస్, దొంతుల కుమార్, భరత్ రెడ్డి, బిరుదు మధుకర్, కృష్ణారెడ్డి, పోచయ్య సార్, మంథని రమేష్, తదితరులు అభినందించారు.

# టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన

**మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినారు. పార్టీ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యం,గ్రామ,వార్డు స్థాయి నాయకత్వ బలోపేతం,కార్యకర్తల ఐక్యత%–%వ్యవస్థీకరణ,యువతను పార్టీలో మరింత చేర్చుకునే వ్యూహాలు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.
పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తించి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలోని 21 మండలాల్లో నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో, కలిసి మెలిసి పని చేయాలని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థాయిలో నిలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సమర్థకులు సత్తా చాటి, భారీ మెజారిటీతో విజయాలు సాధించాలి అని పిలుపునిచ్చారు.

# దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో జరిగే దీక్షాదివస్ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరసన దీక్షను గుర్తిస్తూ ఏటా చేపడుతున్న నిరసన దీక్షా దివస్ను శనివారం నిర్వహిస్తున్నామని అన్నారు. శాంతియుత పంథాలో తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యాన్ని నడిపిన తీరు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని కొనియాడారు. కమీషన్లు, కమిటీలు కాలయాపన చేస్తున్న సమయంలో నవంబర్ 29న చేపట్టిన నిరాహారదీక్షే తెలంగాణ ప్రకటన రావడానికి కారణమైందని గుర్తు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాశ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొండ రమేశ్గౌడ్, ఎడ్ల సందీప్, ఎన్గందుల నర్సింలుచాంద్పాషా, ప్రభు, పాశం దేవరెడ్డి, హజన్, రాము, సురేశ్, సుధాకర్రావు, అజ్జు, జీడి శ్రీనివాస్, బాద రమేశ్, నాగరాజు, బాల్రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ మావోయిస్టు బీఆర్ఎస్ నేత సిద్ధన్న హత్య

**ఇంటర్వ్యూ ప్రాణాల మీదకు తెచ్చిందా.?**

**జగిత్యాల పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు**





సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) వేములవాడ శివారు ప్రాంతంలోని అగ్రహారం గుట్టల్లో ఓ మాజీ మావోయిస్టు ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ నాయకులు హత్యకు గురికావడం జిల్లాలో కలకలం రేపుతుంది. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చ పేట గ్రామానికి చెందిన బల్లెపు సిద్దయ్య అలియాస్ నరసయ్య 1997 ప్రాంతంలో పీపుల్స్ వార్ పార్టీలో పని చేశారు. సుమారు దశాబ్ద కాలం పాటు పనిచేసిన ఆయన అనంతరం జనజీవన స్రవంతిలో కలిసి గత పది సంవత్సరాలుగా భారత రాష్ట్రపతి (బీఆర్ఎస్ )లో నాయకులుగా కొనసాగుతున్నారు. ఆయన వేములవాడ శివారులోని అగ్రహారం గుట్టల్లో హత్యకు గురయ్యారు.

**ఇంటర్వ్యూ ప్రాణం తీసిందా..?**

కొంత కాలం క్రితం ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన సిద్దన్న జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తిని ఆనాడు పార్టీ ఆదేశాల మేరకు హత్య చేసినట్లు తెలపడం ఆ విషయంలో జగిత్యాల జిల్లాకు చెందిన ఆనాడు హత్యకు గురైన వ్యక్తి కుమారుడు సిద్దయ్య హత్య చేసినట్లు ప్రచారం జరుగుతుంది. సిద్దయ్య తో సన్నిహిత్యం పెంచుకున్న సదరు యువకుడు తన యూట్యూబ్ ఛానల్ కు ఇంటర్వ్యూ కావాలనే నెపంతో గురువారం సాయంకాలం అగ్రహారం సమీపంలోని గుట్టల వద్దకు పిలిపించి బండరాయితో హత్య చేసినట్లు ప్రచారం జరుగుతుంది. హత్య చేసినట్లు జగిత్యాల పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వేములవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యూట్యూబ్ ఇంటర్వ్యూ సిద్దన్న ప్రాణాలు తీసిందా? అనే అంశం జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నీ అంశం మారింది.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్, బీసీల జోలికొస్తే నీ తాట తీస్తాం

**– తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా నాయకుడు నల చెరువు నరేందర్ గౌడ్ పిలుపు**

**– చెరుకు సుధాకర్ అన్న తెలంగాణ కోసం బలి పశువు అయిన మొదటి వ్యక్తి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) చెరుకు సుధాకర్ అన్న తెలంగాణ ఉద్యమంలో బలి పశువు అయిన మొదటి వ్యక్తి, పీడియాక్టు అయినా మొదటి వ్యక్తి, ఇలాంటి పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన ఒక మహా నాయకుడు, తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి ఆత్మార్పరంతో బీసీలు కదిలి ఆరోజు ప్రాణత్యాగం చేసి తెలంగాణ తెచ్చారు, మీ ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడైన ప్రాణాలు తీసుకున్నారా కోమటిరెడ్డి ఊసరవల్లిలా రంగులు మార్చే నీవు ఇంకోసారి చెరుకు సుధాకర్ అన్న జోలికొస్తే తన్ని తరిమి కొడతాం ఆయన కాలిగోటికి నువ్వూ సరిపోవు, బీసీల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెడతాం, జనాభా దామాషా ప్రకారం గంపెడు శాతం ఉన్న మేము పిడికిలి బిగిస్తే మీ రాజకీయ భవిష్యత్తు శంకరగిరి మాన్యాలే ఇది మీ తాతల తరం కాదు, గుర్తుపెట్టుకో ఇకనైనా బీసీల జోలికి వచ్చిన, తీన్మార్ మల్లన్న జోలికొచ్చిన నువ్వు లక్ష మంది అన్నావు కదా, కోటి మందితో నీ ఇల్లు ముట్టడిస్తాం చెరుకు సుధాకర్ అన్న, సౌమ్యుడు ఇకనైనా గుణపాఠం నేర్చుకోండి మీ అగ్రవర్ణ అహంకారం ఎక్కడైనా చూపించారో మిమ్మల్ని ఊరికి పించు కుంటూ తరిమికొడతాం, ఇక రాబోయేది బహుజన రాజ్యమే.

# అమల్లోకి లేబర్ కోడ్స్

## 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వం

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలు

ఐదేళ్లుగా చట్టాలు నిర్వీర్యం

ఆకస్మాత్తుగా అమలులో నాలుగు లేబర్ కోడ్స్

లేబర్ కోడ్లను రద్దు చేయాలి : మందాపురం

నరేష్, సీఐటీయు మండల కార్యదర్శి

**ఎంతో కాలంగా కేంద్ర ప్రభుత్వం చెబుతున్న నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి తీసుకొచ్చింది. కార్మికవర్గం ఎన్నో ఏళ్లపాటు అనేక పోరాటాలు, ఆందోళనలు, త్యాగాలు చేసి సంపాదించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్న నేపథ్యంలో కార్మిక వర్గాలు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూనే వస్తోంది. అవేమీ పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి తీసుకొచ్చింది. బీహార్లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావటంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే కోడ్లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020) సామాజిక భద్రత కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులు కోడ్ (2020)లు ఇక అమలులోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.**

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) ఈ కోడ్ల అమలుతో అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయని, అలాగే లేబర్ కోడ్లలో వేతనాలు అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారని, బోనస్, ఇంటి అద్దె అలవెన్స్, రవాణా భత్యం, కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం మినహాయించారని పేర్కొంటున్నారు. దానితో పాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాటరాదని షరతు విధించారని, గ్రాట్యుటీ, రిట్రెంచ్మెంట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదని కార్మిక సంఘాలు వాపోతున్నాయి. సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టిసారిస్తే నిరుద్యోగం పెరుగుతుందనే వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి



తీసుకోలేదని, ఫలితంగా పారిశ్రామిక వర్గాలు, కార్పొరేట్లు శ్రమశక్తిని యథేచ్ఛగా దోచుకునే అవకాశం ఉందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

### హక్కులకు పరిమితులు..

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు, కేంద్రం అమలులోకి తెచ్చే లేబర్ కోడ్లతో హరించుకుపోతాయని, చిన్న చిన్న సంస్థలలో పని చేసే వారికి సంబంధించి ప్రత్యేక పని చేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యల్ని సిఫార్సు చేయటం లేదని కార్మిక సంఘాలు వాపోతున్నాయి.

### తనిఖీలు ఉండవిక..

కార్మికుల సంఖ్య పదిమంది కంటే తక్కువ ఉన్న యూనిట్లను తనిఖీల నుంచి మినహాయించారు.

దీనివల్ల పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులు మరింత హీనస్థాయికి చేరే ప్రమాదం ఉంటుందని, అగ్ని ప్రమాదాలు, యంత్ర భద్రతా ప్రమాణాలపై బాధ్యత లేకుండాపోతుందని కార్మికులు తెలుపుతున్నారు. కార్మిక కోడ్లను రూపొందించే సమయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో పాటు ఇతర భాగస్వాములను సంప్రదించ లేదని, పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాల అనుకూల నిర్ణయాలతో చట్టాలను రూపొందించటం దారుణమని పలువురు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇవి చట్టంలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయని వాపోతున్నారు.

### లేబర్ కోడ్లను రద్దు చేయాలి : మందాపురం నరేష్, సీఐటీయు మండల కార్యదర్శి

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. కార్మికుల యొక్క 29 కార్మిక చట్టాలను అమలుచేయాలి. రాష్ట్రంలో అమలు చేసిన 12 గంటల పని గంటల విధానాన్ని రద్దు చేయాలి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పై ఉన్న 1214 మెమోని రద్దు చేయాలి.



# సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు


## - కలెక్టర్లకు ఈసీ ఆదేశం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ ను ప్రకటించింది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసింది. బ్యాలెట్ చివరి గుర్తు నోటా ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ అయింది. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన పార్టీలు తమ పార్టీల తరఫున అభ్యర్థులను నిలబెడుతున్నాయి. పెద్ద ఎత్తున స్వతంత్రులు బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద జరగవు. కాబట్టి ఎన్నికల సంఘం కొన్ని గుర్తులను (ఫ్రీ సింబల్స్) విడుదల చేస్తుంది. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ అది అనధికారికమే. ఏ పార్టీ గుర్తు ఉండదు. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను ఎంచుకుని తమ 'పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి'గా ప్రచారం చేసుకుంటారు. ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికలకు 30, వార్డు సభ్యుల కోసం 20 గుర్తులను కేటాయించింది. రాష్ట్రంలో గుర్తింపు లేని, రిజిస్టర్ అయిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల సంఘం విడుదల చేసే ఫ్రీ సింబల్స్‌ను ఎంచుకోవచ్చు.

# తీవ్ర రూపం దాల్చిన దిత్వా తుపాను

## - ఏపీలో అత్యంత భారీ వర్షాలు



అమరావతి (ప్రశ్న న్యూస్) నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను తీవ్రరూపం దాల్చింది. ఇది శ్రీలంక తీర ప్రాంతం మీదుగా పయనిస్తూ మరింత బలపడింది. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు తమిళనాడు, పుదుచ్చేరి తీర ప్రాంతాలతో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లో 'అత్యంత భారీ వర్షాలు' కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ, బంగాళాఖాతంలో కారైకాల్‌కు ఆగ్నేయంగా 320 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు ధృవీకరించారు. ఈ తుపాను ఆదివారం ఉదయానికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు అత్యంత సమీపంగా రానుందని ఐఎండీ అంచనా వేసింది. "శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు తమిళనాడు తీరంలో అక్కడక్కడా కుండపోతగా అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలి" అని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసీ) సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ముఖ్యంగా ఆదివారం దక్షిణ కోస్తాంధ్ర, తీర ప్రాంత రాయలసీమలోనూ అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 70-80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కొన్నిసార్లు వీటి వేగం గంటకు 90 కిలోమీటర్లకు చేరుకోవచ్చని హెచ్చరించింది. సముద్రం అత్యంత అల్లకల్లోలంగా ఉంటుందని, అలలు ఎగిసిపడతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1వ తేదీ వరకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లడాన్ని పూర్తిగా నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# బోయిన్ మార్కెట్లో ఎమ్మెల్యే, సమస్యలుపై ఫోకస్ : శ్రీ గణేష్

- బోయిన్ పల్లి మార్కెట్ లో మౌళిక వసతుల పై వినతి
- పత్రాలు అందజేసిన కమీషన్ ఏజెంట్లు.ఆ ప్రాంతాన్ని పరిశీలించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ "టి పి"చట్టం పై త్వరలో మంత్రితో చర్చిస్తాం: ఎమ్మెల్యే శ్రీ గణేష్
- మూస పేట లైన్లో కాలువ పైకప్పు విషయం పై పట్టు బడ్డ కమీషన్ దార్లు,తొందర్లో స్లాబ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే
- బోయిన్ పల్లి మార్కెట్ పై కమిటికి కాస్త అవగాహన తక్కువ, వీలైనంత త్వరగా మార్కెట్ అధికారులు, మంత్రులతో కలిసి మౌళిక సమస్యల పై చర్చించి పరిష్కరిస్తాం
- మంగళవారానికి వాయిదా పడ్డ మహేందర్ రెడ్డి అంశం, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్, సెక్రటరీ హామీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నెలకొన్న సమస్యలను స్వయంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలుసుకోవాలనే ఉద్దేశంతో శుక్రవారం ఉదయం బోయిన్ పల్లి మార్కెట్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు నేతృత్వంలో మార్కెట్ పెద్దలు కలిసి యార్డులో తలెత్తున్న మౌళిక సమస్యల పై అందరినీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులు, వ్యాపారులు, హమాలీలతోమాట్లాడుతూ వారి నుంచి కూడా పలు ఫిర్యాదులను స్వీకరించారు.వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు.రైతులు, హమాలీలు, కమీషన్ ఏజెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అలాగే బోయిన్ పల్లి మార్కెట్లో గత కొన్ని సంవత్సరాలుగా మౌలిక వసతులు పై గ్రౌండ్లో చర్చించారు.ఉపయోగం లేని టాయిలెట్ల వల్ల దుర్గంధం అయిన వాసన రావడం వల్ల విషజ్వరాలు, దోమలతో పలువురు ఆస్పత్రి పాలౌతున్నరన్న విషయాన్ని సైతం ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి హమాలీలు తీసుకెళ్లారు. అదిగాక నిరుపయోగంగా ఉన్న మరుగు దొడ్ల స్థానంలో నూతనంగా బహిర్భూములను నిర్మించాలని, మార్కెట్లో అంతర్గత రోడ్లు పాడైపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే మార్కెట్లో కనీసం రోడ్లు మాట దేవుడెరుగు గుంతలైన ముస్తే బాగుంటుందని కమీషన్ ఏజెంట్లు,ఖరీదుదారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.మార్కెట్ ను ప్రతిరోజు చెత్త చెదారం తొలగిస్తూ శుభ్రంగా ఉంచాలని, ఓపెన్ డ్రైనేజీని శుభ్రం చేసి దోమల బారి నుంచి కాపాడాలని కోరారు.వ్యాపారులు కూడా లైసెన్సుల విషయంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్, సెక్రటరీ, కమిటీ సభ్యులు శరత్, సంతోష్, రామ్, సంతు జూలియస్, ఆకాష్ రెడ్డి, అస్లం, నల్లోల రాజేందర్, కృష్ణ రెడ్డి, ప్రభాకర్, అమీర్, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమై మార్కెట్ లో నెలకొన్న సమస్యల పై గంట సేపు చర్చించి రాష్ట్రంలోనే అతి పెద్దదైన బోయిన్ పల్లి మార్కెట్ లో మెరుగైన మౌలిక వసతులను కల్పిద్దామని, మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మార్కెట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం మనకు వచ్చిందని కావున మార్కెట్ సమస్యలను అవసరమైతే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మెల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళదామని ,మార్కెట్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు.మార్కెట్ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు,సెక్రటరీ ఎం. వెంకన్న,మార్కెట్ కమిటీ సభ్యులు,కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చాంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు మిర్యలశ్రీనివిస్ ,శ్రీకాంత్ రెడ్డి,ట్రెజరీ పికె.కృష్ణా, జాయింట్ సెక్రటరీ బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవేందర్, అంజి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చైర్మన్ రాగిరి ఆనంద్ వివరణ..

మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబును కలిసి ఆస్పత్రిలో తన భర్త ఆరోగ్య పరిస్థితుల పై చర్చించారు. అలాగే గత కొన్ని నెలలుగా వ్యాపారం లేక ఆసామిల ఫోన్ల వొత్తిడి పెరిగి,అందరిని సహాయం అడిగి అలిసిపోయి ఆత్మ హత్యకు గురయ్యారు.
అంతేగానీ చైర్మన్ గా మిమ్మల్ని వ్యక్తి గతంగా ఇబ్బందులకు గురి చేయాలనే ఆలోచన కాదన్నారు, దయచేసి మానవత దృక్పథంతో క్షమించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మహేందర్ రెడ్డి సతీమణి విజ్ఞప్తి చేశారని బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తెలిపారు.

### సోమ దేవేందర్ రెడ్డి వివరణ..

రెండున్నర దశాబ్దాల క్రితం టిపి పై జీవో జారీ చేసిన అప్పటి ప్రభుత్వం.దాన్ని కారణంగా ఇరవై ఐదు సంవత్సరాల తరువాత అన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. దయచేసి ఈ జీవో ని సడలిస్తే అందరి జీవితాలలో వెలుగు నింపిన వారౌతారని సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కోరారు.అలాగే గత రెండు దశాబ్దాలుగా మంచినీటి సరఫరా లేక నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నట్లు,మరి ముఖ్యంగా మౌళిక సమస్యలు పై వందల సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లు ఉంది పరిస్థితి.మరో విషయం ఏమిటంటే అసోసియేషన్ తరఫున మహేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మార్కెట్ పెద్దలు పై ఉంది కాబట్టి ఆయన "తక్ పట్టి"తిరిగి ఇప్పించాల్సిన బాధ్యత కూడా మీపై ఉందన్నారు.మార్కెట్లో నెలకొన్న సమస్యలు సానుకూలంగా విని అన్ని పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ ఇచ్చారన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588